జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989894528



రంగారెడ్డి | ఆదివారం 29 డిసెంబర్ 2024 | సంపుటి : 15 | సంచిక : 277 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com






# ఇక సెలవు!

- అశ్రునయనాల మధ్య సంస్కరణలకర్తకు తుది వీడ్కోలు..
- నిగమ్‌బోధ్ ఘాట్‌లో మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు పూర్తి!
- మన్మోహన్ పాడె మోసిన రాహుల్ గాంధీ
- చితికి నిప్పు అంటించిన మన్మోహన్ కుమార్తె
- సిక్కు సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు
- అంత్యక్రియలకు హాజరైన రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాని

2

*నిగమ్ బోధ్ ఘాట్‌లో భారత మాజీ మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ముగిశాయి. ఆర్థిక సంస్కరణల రూపశిల్పి, నవ భారత నిర్మాత మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్ని కేంద్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహించింది. ఆశ్రు నయనాలతో మాజీ ప్రధాని మన్మోహన్‌కు పార్టీలకతీతంగా నేతలు కడసారి వీడ్కోలు పలికారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, తదితరులు పాల్గొన్నారు.పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య, రేవంత్ రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ ప్రముఖులు మన్మోహన్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఢిల్లీ నిగంబోధ్ ఘాట్ వద్ద మన్మోహన్ సింగ్ అంత్యక్రియలలో తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్, రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దామోదర్ రావు పాల్గొన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళుర్పించి తుది వీడ్కోలు పలికారు.*



## మా పథకాలకు భయపడే బీజేపీ అడ్డుకుంటోంది

- బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆగ్రహం
- తమ పార్టీని ఎదుర్కొనే ధైర్యం లేక బీజేపీ... కాంగ్రెస్‌ను అడ్డుపెట్టుకుంటుందని విమర్శ
- ప్రజలకు అందిస్తున్న పథకాలను దెబ్బతీసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని మండిపాటు
- తమ పార్టీ ఇచ్చిన హామీలతో బీజేపీ భయపడుతోందని విమర్శ

## తెలుగువారందరికీ గర్వకారణం

- రాజ్యాంగ రచనలో తెలుగువారి పాత్ర చిరస్మరణీయం
- విజయవాడలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు...
- ప్రపంచ తెలుగు రచయితల మహాసభలపై ఎక్స్ వేదికగా స్పందించిన చంద్రబాబు
- మాతృభాషను భవిష్యత్ తరాలకు పదిలంగా అందించాలని పిలుపు
- తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు అద్వితీయ త్యాగం చేశారన్న ముఖ్యమంత్రి
- ఈ మహాసభలు జరిగే ప్రాంగణానికి ఆయన పేరు పెట్టడం అభినందనీయం అన్న సీఎం



**అమరావతి**

విజయవాడలో జరుగుతున్న ప్రపంచ తెలుగు రచయితల మహాసభలపై సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. విజయవాడలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు నిర్వహించుకోవడం తెలుగువారందరికీ గర్వకారణం అని అన్నారు. ఈ సందర్భంగా మాతృభాషను భవిష్యత్ తరాలకు పదిలంగా అందించాలని పిలుపునిచ్చారు. ఆ లక్ష్యంగా నిర్వహిస్తోన్న ఈ మహాసభలు జరిగే ప్రాంగణానికి, అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును పెట్టడం అనేది ఆ మహానుభావుడు తెలుగు జాతి కోసం చేసిన అద్వితీయ త్యాగాన్ని ప్రతి ఒక్కరికీ గుర్తు చేస్తోందని పేర్కొన్నారు. అలాగే ప్రధాన వేదికకు తెలుగు భాషాభివృద్ధి - మిగతా3లో

## వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది

- మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను కాకా పట్టామని అబద్ధపు ప్రచారం చేస్తున్నారు
- టీడీపీ శ్రేణులను బలహీనపర్చాలనే వైసీపీ ఆలోచన సఫలం కాదు
- వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దు
- చంద్రబాబు నాయకత్వంలో లోకేష్ ఆలోచనలతో ఉత్తరాంధ్ర అభివృద్ధి వైపు దూసుకెళ్తోంది
- ఇరిగేషన్, వ్యవసాయం, రోడ్ అండ్ బిల్డింగ్స్ విషయాల్లో చిత్తశుద్ధితో పరిష్కార మార్గాలు వెతుకుతున్నాం
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**అమరావతి**

తనపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను కాకా పట్టామని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. విజయనగరంలో బొత్స కుటుంబ పాలన పోయి కూటమి పాలన వచ్చిందని గుర్తుచేశారు. కార్యకర్తల మనోభావాలు దెబ్బతినేలా కొందరు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ శ్రేణులను బలహీనపర్చాలనే వైసీపీ ఆలోచన సఫలం కాదన్నారు. వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దు అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. టీడీపీ కార్యకర్తలను బలహీనపర్చాలనే వైసీపీ ఆలోచన ఎన్నటికి సఫలంకాదని చెప్పారు. చంద్రబాబు నాయకత్వంలో లోకేష్ ఆలోచనలతో ఉత్తరాంధ్ర అభివృద్ధి వైపు దూసుకెళ్తోందని అన్నారు. ఇరిగేషన్, వ్యవసాయం, రోడ్ అండ్ - మిగతా3లో

## జోష్ నింపిన న్యూఇయర్..

- సిమ్లా, మనాలికి పోటెత్తిన పర్యాటకులు..
- హిల్ స్టేట్‌లో భారీగా ట్రాఫిక్ జామ్
- సిమ్లా, మనాలి, కసోల్ తదితర ప్రాంతాలు పర్యాటకులతో సందడిగా మారాయి
- మరోవైపు భారీగా వాహనాలు రావడంతో ట్రాఫిక్ రద్దీ

## వారిని ఎలా నియంత్రించాలో తెలుసు.. చేసి చూపిస్తాం

- వైసీపీ నేతల దాడిలో గాయపడ్డ ఎంపీడీవోను పరామర్శించిన పవన్ కల్యాణ్
- ఎంపీడీవో జవహర్ బాబుపై వైసీపీ నేత సుదర్శన్ రెడ్డి దాడి
- కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జవహర్ బాబు
- 13 మందిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసిన పోలీసులు



**కడప**

రిమ్స్‌లో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీఓ జవహర్ బాబును డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరామర్శించారు. కాసేపటి క్రితమే రిమ్స్‌కు చేరుకున్న డిప్యూటీ సీఎం.. ఎంపీడీవోను పరామర్శించి వైసీపీ నేతల దాడికి సంబంధించి బాధితుడిని, కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితుడు ఎంపీడీఓ జవహర్ బాబుకు, కుటుంబసభ్యులకు " నేనున్నాను.. ధైర్యంగా ఉండమని" పవన్ భరోసా ఇచ్చారు. అనంతరం ఉపముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. అధికారులపై దాడి చేయడం వైసీపీకి కొత్త కాదన్నారు. ఇది వైసీపీ రాజ్యం అనుకుంటున్నారని మండిపడ్డారు. ఎంపీడీఓ జవహర్ బాబును అమానుషంగా - మిగతా3లో

## డిజిటల్ అరెస్ట్ అనేదే లేదు



- అలాంటి వాటిని ఎవరూ నమ్మవద్దు.. ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు
- ఇటీవల కాలంలో డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ మోసగాళ్ల బెదిరింపులు
- పలువురి నుంచి కోట్ల రూపాయలు వసూలు
- సైబర్ నేరాల సంఖ్య విపరీతంగా పెరుగుతోందన్న డీజీపీ
- ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామని వెల్లడి

**అమరావతి**

ఇటీవల కాలంలో ఎక్కువగా వినిపిస్తున్న మాట... డిజిటల్ అరెస్ట్. డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ నేరగాళ్లు పలువురు వ్యక్తులను బెదిరించి కోట్లు కొల్లగొడుతున్న ఘటనలు ఎక్కువవుతున్నాయి. ఈ పరిణామాలపై ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు స్పందించారు. చట్టంలో డిజిటల్ అరెస్ట్ అనేదే లేదని, అలాంటి బెదిరింపులను ఎవరూ నమ్మవద్దని స్పష్టం చేశారు. గత కొంతకాలంగా సైబర్ నేరాల - మిగతా3లో

# ఇక సెలవు!

**న్యూఢిల్లీ :** ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు పూర్తయ్యాయి. సైనిక లాంఛనాలతో మన్మోహన్ అంత్యక్రియలు జరిపారు. నిగమ్‌బోధ్ ఘాట్‌లో మన్మోహన్ భౌతికకాయానికి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని మోదీ, రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా నివాళులర్పించారు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మన్మోహన్ అంతిమయాత్రలో పాల్గొన్నారు. అశ్రునయనాల మధ్య సంస్కరణల యోధుడికి తుది వీడ్కోలు పలికారు అభిమానులు. నిగమ్‌బోధ్ ఘాట్‌కు మన్మోహన్ అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలివచ్చి నివాళులర్పించారు.
అంతకుముందు ఏఐసీసీ ఆఫీస్‌లో మన్మోహన్‌కు ప్రజలు, కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. ఏఐసీసీ ఆఫీస్ నుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు మన్మోహన్ అంతిమయాత్ర కొనసాగింది. అంతిమయాత్ర వాహనంలోనే రాహుల్ గాంధీ నిగమ్‌బోధ్ ఘాట్‌కు వచ్చారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన నేతలు మన్మోహన్ సింగ్‌కు ఘననివాళులర్పించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, ఎంపీ మల్లురవి మన్మోహన్‌కు అంజలి ఘటించారు. ఏపీ కాంగ్రెస్ నేతలు పల్లంరాజు, కేవీపీ రామచంద్రరావు మన్మోహన్ భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించారు.
మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు యావత్ దేశం అంతిమ వీడ్కోలు పలుకుతున్న సందర్భం ఇది. యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్ అనీ, మౌనముని అని ముద్రపడిన మన్మోహన్ చేసిన సేవలను ఆసేతుహిమాచలం గుర్తుచేసుకుంటోంది. 1991 నుంచి 2024 వరకు- దేశనిర్మాణంలో ఆయన పాత్రను నిన్నటితరం నెమరువేసుకుంటోంది. ఆయన సేవలను ఈ తరం తెలుసుకుంటోంది. మన్మోహన్ సింగ్ 1991లో ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టినా, 2004లో ప్రధాన మంత్రిగా ప్రమాణం చేసినా, ఆయన జీవితంలో అన్నీ యాక్సిడెంట్లే. కానీ ఈ అనుకోని ఘటనలు, దేశానికి మేలు చేశాయి. మేలు చేయడమే కాదు, దేశాభివృద్ధికి బాటలు పరిచాయి.
మన్మోహన్ సింగ్ మౌనంగా ఉండే ఆర్థిక మేధావే అయినా, అంతే దీటుగా జవాబు ఇచ్చే మిస్టర్ పర్‌ఫెక్ట్ కూడా. ఆర్థికమంత్రిగా మన్మోహన్ ఫస్ట్ స్పీచ్ నుంచి, ప్రధానిగా చివరి స్పీచ్ వరకు మన్మోహన్‌లో ఇదే ధోరణి కనిపించింది. ఎలాంటి మాటలదాడి జరిగినా, ఎలాంటి విమర్శలు వచ్చినా ఎదుర్కోవడానికి తాను సిద్ధమంటూ 1991 బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా మన్మోహన్ వ్యాఖ్యానించారు. చివరిగా 2014లో ప్రధాని పదవి నుంచి గుడ్‌బై చెప్పే సందర్భంలోనూ, ప్రెస్‌మీట్‌లో ఇలాగే మాట్లాడారు. తాను విలేకరుల సమావేశాలకు భయపడే ప్రధానమంత్రిని కానంటూ మన్మోహన్ సింగ్ నాటి ప్రెస్‌మీట్‌లో చేసిన వ్యాఖ్యలు, ఇప్పుడు జనం గుర్తుకు తెచ్చుకుంటున్నారు.

**దీంతోపాటు వీళ్లు కూడా..**

ఆర్మీ ఫిరంగి రైలులో పార్థివ దేహాన్ని నిగంబోధ్ ఘాట్‌కు తరలించారు. రాహుల్ గాంధీ మృతదేహంతో వాహనంలో కూర్చుని అక్కడకు వచ్చి నివాళులు అర్పించారు. ఘాట్ వద్ద కాంగ్రెస్ చీఫ్ ఖర్గే, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సహా పలువురు కాంగ్రెస్ నేతలు హాజరై నివాళులర్పించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల నిమిత్తం భూటాన్ రాజు, మారిషస్ విదేశాంగ మంత్రి భారత్ చేరుకున్నారు. అంతకుముందు శుక్రవారం ప్రధాని మోదీ, రాష్ట్రపతి ముర్ము సహా దేశంలోని నాయకులందరూ ఆయన నివాసంలో నివాళులర్పించారు.



**అణు ఒప్పందంలో కీలక పాత్ర**

భారత్, అమెరికాల మధ్య పౌర అణు ఒప్పందంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారు. అమెరికా మాజీ విదేశాంగ మంత్రి కండోలీజా రైస్ కూడా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పాత్రను గుర్తు చేసుకున్నారు. ఆయనను గొప్ప నాయకుడిగా అభివర్ణించారు. రెండు దేశాల మధ్య చారిత్రక పౌర అణు ఒప్పందం ద్వారా అమెరికా-భారత సంబంధాలను ప్రాథమికంగా కొత్త స్థాయికి తీసుకెళ్లడంలో ఆయన సహాయం చేశారని కండోలీజా అన్నారు.

**ఆర్థిక సంస్కరణల విషయంలో**

అంతర్జాతీయ ద్రవ్య నిధి మొదటి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అయిన గీతా గోపీనాథ్.. సింగ్ 1991 బడ్జెట్ గురించి ప్రస్తావించారు. ఇది మిలియన్ల కొద్దీ భారతీయుల ఆర్థిక అవకాశాలను గణనీయంగా మెరుగుపరిచిందని సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ %శ% లో పోస్ట్ చేశారు. సింగ్ మరణం భారతదేశానికి, ప్రపంచానికి తీరని లోటు అని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో కూడా సంతాపం తెలిపారు. ఈ క్రమంలో దీర్ఘకాలం పనిచేసిన నాయకులలో ఒకరిగా, ఆయన దేశ ఆర్థిక వ్యవస్థను మార్చారని పేర్కొన్నారు. లక్షలాది మందిని పేదరికం నుంచి బయటపడేలా చేశారని వెల్లడించారు. కెనడాతో సహా ప్రపంచంతో బలమైన సంబంధాలను నిర్మించారని గుర్తు చేసుకున్నారు.

**చక్వాల్లో జన్మించిన మన్మోహన్**

పంజాబ్ (ఇప్పటి చక్వాల్ , పాకిస్తాన్) లో 1932 సెప్టెంబరు 26న జన్మించారు మన్మోహన్ సింగ్. పంజాబ్ యూన్సివర్సిటీ నుంచి 1952లో ఎకనామిక్స్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ, 1954లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేశారు. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి 1957లో బ్యాచిలర్స్, 1962లో ఆక్స్‌ఫర్డ్ యూన్సివర్సిటీ నుంచి డాక్టరేట్ పూర్తి చేసిన మన్మోహన్ సింగ్ 1957-59లో ఆర్థికశాస్త్రం లెక్చరర్ గా చేశారు.
1963-65 పంజాబ్ విశ్వవిద్యాలయంలో ఆర్థికశాస్త్రం ప్రొఫెసర్‌గా , 1969-71 కాలంలో ఢిల్లీ విశ్వవిద్యాలయంలో, 1976 లో జేఎన్‌యూ న్యూఢిల్లీలో బాధ్యతలు చేపట్టారు.

**రాజ్యసభ సభ్యుడిగా సేవలు**

1991 అక్టోబరు 1 నుంచి 2019 జూన్ 14 వరకు ఐదు పర్యాయాలు అస్సాం నుంచి రాజ్యసభ సభ్యునిగా సేవలు అందించారు. 2019 ఆగస్టు 20 నుంచి 2024 ఏప్రిల్ 3 వరకు రాజస్థాన్ నుండి రాజ్యసభ సభ్యునిగా చేశారు. 1991లో ఆర్థిక శాఖ మంత్రిగా ఆర్థిక సంస్కరణలతో భారతదేశాన్ని మళ్లీ గాడిన పెట్టారు. ఆపై 2004 నుంచి 2014 వరకు దేశ ప్రధానిగా మన్మోహన్ సింగ్ సేవలు అందించారు.
1971-72లో ఆర్థిక సలహాదారుగా సేవలు
1972-76లో ఆర్థిక మంత్రిత్వ శాఖలో ప్రధాన సలహాదారుడుగా కీలకపాత్ర.
1976-80 మధ్య కాలంలో భారత రిజర్వు బ్యాంకు డైరెక్టర్‌గా
1980 ఏప్రిల్ - 1982 సెప్టెంబరు 15 కాలంలో ప్లానింగ్ కమిషన్ సభ్యుడు- కార్యదర్శిగా సేవలు
1982 - 1985 జనవరి 14లో రిజర్వ్ బ్యాంకు గవర్నరు
1983-84లో ప్రధానమంత్రి ఆర్థిక సలహాదారుల కౌన్సిల్ సభ్యుడు
1985 జనవరి 15 నుంచి 1987 జూలై 31 వరకు ప్లానింగ్ కమిషన్ డిప్యూటి ఛైర్మన్‌గా సేవలు
1990 - 1991 మార్చి 14లో ప్రధానమంత్రి ఆర్థిక సలహాదారుడు
1991 మార్చి 15 నుంచి 1991 జూన్ 20 వరకు యూనివర్సిటి గ్రాంట్స్ కమిషన్ ఛైర్మన్

# మా పథకాలకు భయపడే బీజేపీ అడ్డుకుంటోంది

**న్యూఢిల్లీ:** ఢిల్లీలో తమ ప్రభుత్వాన్ని ఎదుర్కొనే ధైర్యం లేక బీజేపీ... కాంగ్రెస్ పార్టీని అడ్డుపెట్టుకుంటుందని ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మండిపడ్డారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఎల్‌జీ సెక్రటరియేట్ తాజాగా విచారణకు ఆదేశించింది. ఈ వ్యవహారంపై కేజ్రీవాల్ తీవ్రంగా స్పందించారు.
అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తమను అడ్డుకోవడానికే ఇవన్నీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ ప్రజలకు తమ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను దెబ్బతీసేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తోందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాము మరోసారి గెలిస్తే మహిళా సమ్మాన్ యోజన కింద మహిళలకు ప్రతి నెల రూ.2,100 ఆర్థిక సాయం, సీనియర్ సిటిజన్లకు అన్ని ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందిస్తామని ప్రకటించామని గుర్తు చేశారు. ఇందుకోసం ఇప్పటికే చాలామంది నమోదు చేసుకుంటున్నారని తెలిపారు.
ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై విచారణకు లెఫ్టినెంట్ గవర్నర్ విచారణకు ఆదేశించడంపై ఆ పార్టీ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ (%ూతీఙఱఅఁ ఖవయితీఙ్ఖుశ్రీ%) స్పందించారు. నిరాధారమైన విచారణతో తమ పార్టీ 'మహిళా సమ్మాన్ యోజన'ను బలహీనపరచేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ తమ తమ పార్టీ పథలకు చూసి బీజేపీ భయపడుతోందని, వాటిని దెబ్బతీసేందుకు కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్‌ను అడ్డుపెట్టుకుందని శనివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ ఆయన అన్నారు. 'మహిళా యోజన పథకం' కింద మహిళలకు రూ.2,100 చొప్పున నెలవారీ ఆర్థిక సాయం, 'సంజీవని యోజన' పథకం కింద 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఉచిత వైద్య చికిత్సను 'ఆప్' ప్రకటించింది. తాము ప్రకటించిన రెండు పథకాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుండటం, లక్షలాది మంది ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో బీజేపీకి ఓటమి భయం పట్టుకుందని కేజ్రీవాల్ అన్నారు. ఈ పథకాలను ఆప్ విజయవంతం చేసినట్లయితే బీజేపీకి అనేక నియోజకవర్గాల్లో గట్టిదెబ్బ తగులుతుందని, చాలాచోట్ల డిపాజిట్లు కూడా కోల్పోతుందని ఆ పార్టీనేతలే తనతో చెబుతున్నారని తెలిపారు.




ఆప్ చేసిన రిజిస్ట్రేషన్ క్యాంపులు విజయవంతం కావడంతో బీజేపీ బెదిరింపు ఎత్తుగడలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. క్యాంపులను చెల్లాచెదురు చేసేందుకు దుండగులను, పోలీసులను ఉసిగొలుపుతోందని అన్నారు.
రాజకీయ దురుద్దేశాలతోనే..
బీజేపీ రాజకీయ కారణాలతోనే ఆప్ పథకాలపై నకిలీ విచారణకు ఆదేశించినట్టు ఆయన చెప్పారు. "ఏమి ఇన్వెస్టిగేషన్ చేస్తారు? మేము కేవలం ఎన్నికల వాగ్దానం చేశాం. మేము గెలిస్తే ఆ పథకాలను అమలు చేస్తాం. కేవలం మేము చేసింది అంతే" అని అన్నారు. బీజేపీ తమ చర్యల ద్వారా ఆ పార్టీ అధికారంలోకి వస్తే మహిళా సమ్మాన్ యోజన, సంజీవని యోజన, మహిళలకు ఇస్తున్న ఉచిత బస్సు సేవలు, ఉచిత విద్యుత్, నీళ్లు, మొహల్లా క్లినిక్‌లను నిలిపివేస్తారనే స్పష్టమైన సంకేతాలు ఇచ్చిందని ఆయన విమర్శించారు.

**జైలుకు వెళ్లేందుకు వెనుకాడను**

ఆప్ పథకాలను అడ్డుకునేందుకు కాంగ్రెస్‌ను బీజేపీ అడ్డుపెట్టుకుంటోందని, ఆప్‌ను అడ్డుకోవాలని రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయని కేజ్రీవాల్ ఆరోపించారు. "ప్రజల కోసం మళ్లీ జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాను. ఈ దేశం వారి పూర్వీకుల ఆస్తి కాదు. ఓట్ల కోసం బహిరంగంగా డబ్బులు పంచుతున్న వ్యక్తిని వాళ్లు ఎందుకు ఆపడం లేదు" అని కేజ్రీవాల్ సూటిగా బీజేపీని ప్రశ్నించారు.

# మన్మోహన్‌సింగ్ మృతిపట్ల జో బైడెన్ సంతాపం

మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన 'నిజమైన రాజనీతిజ్ఞుడు', 'గొప్ప ప్రజా సేవకుడు' అంటూ కొనియాడారు. 'మన్మోహన్ సింగ్ ఓ గొప్ప రాజనీతిజ్ఞుడు. అద్భుతమైన ప్రజా సేవకుడు. ఆయన వ్యూహాత్మక దృక్పథం లేకుంటే భారత్ - అమెరికా మధ్య అపూర్వమైన సహకారం సాధ్యమయ్యేదే కాదు. చారిత్రాత్మకమైన భారతదేశం-అమెరికా పౌర అణు ఒప్పందం నుంచి ఇండో - పసిఫిక్ భాగస్వాముల కోసం క్వాడ్‌ను ప్రారంభించడం వరకూ ఆయన కృషి మరవలేనిది' అంటూ పేర్కొన్నారు. జో బైడెన్, జిల్ బైడెన్.. మన్మోహన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ మేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది. 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ మొదటి పర్యాయంలోనే దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. పైకి మృదుస్వభావిలా కనిపించినా దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో అత్యంత కఠినంగా వ్యవహరించారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు, ఉపాధి హామీ పథకం ప్రారంభం వంటి ఎన్నో కీలక పరిణామాలు ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే చోటుచేసుకున్నాయి. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం-అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు. భారతదేశం ప్రపంచ అణు మార్కెట్లోకి ప్రవేశించడానికి, ఇంధన సంక్షోభాన్ని అధిగమించడానికి ఈ ఒప్పందం దోహదపడింది. యూపీఏ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతిచ్చిన లెఫ్ట్ పార్టీలు ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. మద్దతు ఉపసంహరించుకున్నాయి. అయినా మన్మోహన్ సింగ్ ఎక్కడా వెనక్కి తగ్గలేదు. అవసరమైతే ప్రధాని పదవికి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమయ్యారు.



## మన్మోహన్ సింగ్ అంత్యక్రియలపై రాజకీయాలొద్దు : మాయావతి



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు, స్మారకంపై రాజకీయాలు చేయడాన్ని బీఎస్పీ చీఫ్ మాయావతి తీవ్రంగా ఖండించారు. మన్మోహన్ సింగ్ కుటుంబం, సిక్కు మతం యొక్క సెంటిమెంట్స్‌ను కేంద్ర సర్కారు గౌరవించాలని ఆమె హితవుపలికారు. మన్మోహన్ సింగ్ కుటుంబం ఎక్కడైతే ఆయన స్మారకాన్ని నిర్మించాలని కోరుతున్నదో అక్కడే నిర్మించాలని సూచించారు. ఈ విషయంలో ఎవరికీ రాజకీయాలు చేసే హక్కు లేదని, కేంద్ర ప్రభుత్వం మన్మోహన్ సింగ్ కుటుంబం కోరిన చోటనే ఆయన స్మారకాన్ని నిర్మించాలని మాయ డిమాండ్ చేశారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు జరిగిన చోటనే ఆయన స్మారకాన్ని నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుండగా.. అక్కడ కుదరదని ఆయన స్మారకాన్ని ఎక్కడ నిర్మించాలనేది త్వరలో నిర్ణయిస్తామని కేంద్రం చెబుతోంది. ఈ నేపథ్యంలో మాయావతి తాజా వ్యాఖ్యలు చేశారు.

## ఆ రైతులపై సుప్రీంకోర్టు ఆగ్రహం.. దలేవాల్‌ను ఆస్పత్రిలో చేర్చాలని ఆదేశం

పంజాబ్‌లో రైతు సమస్యల పరిష్కారం కోసం డిమాండ్ చేస్తూ గత నెల 26 నుంచి నిరాహారదీక్ష చేస్తున్న రైతు నేత జగ్జిత్ సింగ్ దలేవాల్ ఆరోగ్య పరిస్థితి విషమంగా మారింది. దాంతో ఆయనను ఆస్పత్రికి తరలించకుండా ఇతర రైతు నాయకులు అడ్డుకుంటున్నారు. తమ డిమాండ్ల పరిష్కారంపై హామీ ఇచ్చిన తర్వాతనే దలేవాల్‌ను ఆస్పత్రికి తరలించేందుకు అంగీకరిస్తామని పట్టుబడుతున్నారు. ఆరోగ్యం క్షీణించిన నేపథ్యంలో రైతు నేత దలేవాల్‌ను వెంటనే ఆస్పత్రిలో చేరేందుకు ఒప్పించి, ఆస్పత్రికి తరలించాలని ఈ నెల 20న పంజాబ్ చీఫ్ సెక్రెటరీ, డీజీపీలను సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే ఈ ఆదేశాలను అమలు చేయడంలో వారు విఫలం కావడంతో వారికి వ్యతిరేకంగా కోర్టులో కంటెంప్ట్ పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై న్యాయస్థానం ఇవాళ విచారణ చేపట్టింది. దలేవాల్‌ను ఆస్పత్రికి తరలించకుండా ఇతర రైతు నేతలు అడ్డుకుంటున్నారని ప్రభుత్వం తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. దాంతో కోర్టు ఆ రైతు నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దలేవాల్ క్షేమం కోరేవారు ఆవిధంగా ప్రవర్తించరని వ్యాఖ్యానించింది. రైతు నేతలతో మాట్లాడి దలేవాల్‌ను వెంటనే ఆస్పత్రికి తరలించాలని ఆదేశించింది.



## జోష్ నింపిన న్యూఇయర్

2024 సంవత్సరం ముగింపునకు వచ్చేసింది. 2025 సంవత్సరానికి వెల్‌కం చెప్పేందుకు అందరూ రెడీ అవుతున్నారు. అయితే, చాలా మంది వినూత్నంగా న్యూ ఇయర్‌ను సెలబ్రేట్ చేసుకునేందుకు సిద్ధమయ్యారు. స్నేహితులు, కుటుంబీకులతో కలిసి పార్టీలు జరుపుకోవడంతోపాటు విహార యాత్రలకు తరలివెళ్తున్నారు. ఈ క్రమంలోనే హిల్ స్టేట్ హిమాచల్ ప్రదేశ్ పర్యాటకులతో కళకళలాడుతోంది. ప్రస్తుతం హిమాచల్‌లో భారీగా మంచు పడుతోంది. శుక్రవారం లాహౌల్ - స్పితి, మనాలి ఎగువ ప్రాంతాల్లో భారీగా మంచు కురిసింది. సోలాంగ్ వ్యాలీ, రోహ్‌తంగ్‌పాస్, అటల్ టన్నెల్ ప్రాంతాలు మంచుతో పర్యాటకుల ఆహ్వానిస్తున్నాయి. న్యూఇయర్‌కి తోడు మంచు అందాలు పర్యాటకులను ఆహ్వానిస్తున్నాయి. దీంతో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు కొండ ప్రాంతానికి పోటెత్తుతున్నారు. సిమ్లా, మనాలి, కసోల్ తదితర ప్రాంతాలు పర్యాటకులతో సందడిగా మారాయి. మరోవైపు భారీగా వాహనాలు రావడంతో ట్రాఫిక్ రద్దీ నెలకొంది గత వారం రోజుల్లో 30 వేల మందికి పైగా ప్రజలు మనాలిని సందర్శించినట్లు అధికారులు తెలిపారు. దాదాపుగా 10 వేల వాహనాలు పట్టణంలోకి ప్రవేశించినట్లు పేర్కొన్నారు. న్యూఇయర్ వేడుకల కోసం సుమారుగా 20 వేల మందికిపైగా పర్యాటకులు హిల్ స్టేషన్‌ను సందర్శిస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం మనాలి %-% సోలాంగ్ నాలా రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. సోలాంగ్ వ్యాలీలో భారీగా మంచు కురుస్తుండటంతో ముందు వాహనాలు కనిపించని పరిస్థితి. ఈ కారణంగా సుమారు 1,000 వాహనాలు అక్కడ చిక్కుకుపోయినట్లు అధికారులు తెలిపారు. ఆయా వాహనాల్లో దాదాపు 5000 మంది పర్యాటకులు ఉన్నట్లు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. పర్యాటకులను కులు పోలీసులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రస్తుతం అక్కడ రెస్క్యూ ఆపరేషన్స్ కొనసాగుతున్నాయి.



## ఆ నలుగురి చేతిలో నితీష్ బందీ... తేజస్వి సంచలన వ్యాఖ్యలు

**పాట్నా:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌పై ఆర్జేడీ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వానికి సంబంధించి నితీష్ సొంతంగా నిర్ణయాలు తీసుకోవడం లేదని, కొందరు సన్నిహితుల చేతిలో ఆయన 'బందీ'గా ఉన్నారని అన్నారు. నితీష్ కుమార్ మరోసారి కూటమి మారే అవకాశాలపై శనివారంనాడిక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో తేజస్విని మీడియా ప్రశ్నించినప్పుడు అలాంటి ఊహాగానాలకు తన వద్ద ఆధారాలేమీ లేవని, అయితే బీహార్‌ను ఆయన నడపలేకపోతున్నారనేది మాత్రం తాను చెప్పగలనని అన్నారు. "కుమార్ సొంతంగా నిర్ణయాలు తీసుకోలేక పోతున్నారు. సొంత పార్టీకి చెందిన నలుగురి చేతిలో ఆయన బందీగా ఉన్నారు. ఇద్దరు ఢిల్లీలో ఉండగా, ఇద్దరు ఇక్కడ ఉన్నారు" అని అన్నారు. తన వ్యాఖ్యలకు బలం చేకూర్చే సంఘటనలను ఆయన ప్రస్తావిస్తూ, బాబా సాహెబ్ అంబేద్కర్‌ను కించపరచేలా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఇటీవల వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బీజేపీకి మద్దతిచ్చే విషయాన్ని పునరాలోచించాలని కుమార్‌కు 'ఆప్' సుప్రీం అరవింద్ కేజ్రీవాల్ ఇటీవల లేఖ రాశారని, అయితే జేడీయూ నేత (వర్కిగ్ ప్రెసిడెంట్) సంజయ్ ఝూ నుంచి సమాధానం వచ్చిందని అన్నారు. చాలా స్పష్టంగా సీఎం హోదాలో ఉన్న నితీష్ పేరుతో కేజ్రీవాల్ లేఖ రాస్తే సంజయ్ ఝూ సమాధానం ఇవ్వడం ఏమిటని తేజస్వి ప్రశ్నించారు. దీనిని బట్టే బీహార్ రాష్ట్రం ఎవరి చేతుల్లో ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు.



# తెలుగువారందరికీ గర్వకారణం

-మొదటిపేజీ తరువాయి

కోసం గణనీయ కృషి చేసిన రామోజీరావు పేరు పెట్టడం కూడా అభినందనీయం అన్నారు. ఇక ఈ మహాసభలకు విచ్చేసిన అతిథులకు, పాల్గొంటున్న తెలుగు భాషాభిమానులు అందరికీ ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ మహాసభలు విజయవంతం అవ్వాలని కోరుకుంటూ... నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రాజ్యాంగ రచనలో తెలుగువారి పాత్ర చిరస్మరణీయమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రముఖుల చిత్రాలు, చరిత్రను తెలిపేలా వినూత్నంగా అసెంబ్లీ క్యాలెండర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకుందని.. దీంతో ఆనాటి రాజ్యాంగ రచనలో భాగస్వాములైన తెలుగు ప్రముఖులను స్మరించేలా క్యాలెండర్ రూపొందించినట్లు తెలిపారు. 2025 సంవత్సరానికి రూపొందించిన నూతన అసెంబ్లీ క్యాలెండర్‌ను తన నివాసంలో ఇవాళ(శనివారం) సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. గోబ్యాక్ సైమన్ అంటూ తెగువ చూపిన ధీరుడు టంగుటూరి ప్రకాశం పంతులు రాజ్యాంగ రచనలో భాగస్వామి కావడం గర్వకారణమని అన్నారు.

రాజ్యాంగంలోని స్థానిక సంస్థలు, గవర్నర్ విచక్షణ



అధికారాలు వంటి అంశాల రూపకల్పనలో సహాయ సహకారాలు టంగుటూరి ప్రకాశం పంతులు అందించారని చెప్పారు. బోగరాజు పట్టాభి సీతారామయ్య రాజ్యాంగ సభా సంప్రదింపుల కమిటీలో సభ్యుడిగా సేవలు అందించారని అన్నారు. దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ జాతీయ భాష, న్యాయవ్యవస్థ, స్వాతంత్ర్యం, మానవ అక్రమ రవాణాపై చేసిన కీలక సూచనలకు రాజ్యాంగ సభ ఆమోదం తెలిపిందని చెప్పారు. జాతీయ భాష గురించి మోటూరి సత్యనారాయణ, అధికార వికేంద్రీకరణ, అత్యవసర అధికారాలు రెండు సభలు ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుపై ఎన్జీ రంగా సూచనలు చేశారన్నారు. వీరితో పాటు వీసీ కేశవరావు, అల్లాడి కృష్ణస్వామి, మొసలికంటి తిరుమలరావు, కళా వెంకట్రావులు తమ వంతు సేవలు అందించారని గుర్తుచేశారు. ఇలాంటి వారి చిత్రపటాలతో అసెంబ్లీ క్యాలెండర్‌ను రూపొందించి ఆవిష్కరించడం సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటి స్పీకర్ రఘురామకృష్ణంరాజు తో పాటు అసెంబ్లీ సెక్రటెరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్ హాజరయ్యారు.

తెలుగు నేల పులకిస్తోంది: సీఎం చంద్రబాబు

ప్రపంచ తెలుగు రచయితల మహాసభల నిర్వహణపై సీఎం చంద్రబాబు ట్విట్టర్ (ఎక్స్)లో ట్వీట్ చేశారు. విజయవాడలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు నిర్వహించుకోవడం తెలుగువారందరికీ గర్వకారణమని చెప్పారు. మాతృభాషను భవిష్యత్ తరాలకు పదిలంగా అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తోన్న ఈ మహాసభలు జరిగే ప్రాంగణానికి, అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును పెట్టారని అన్నారు. ఆ మహానుభావుడు తెలుగు జాతి కోసం చేసిన అద్వితీయ త్యాగాన్ని ప్రతి ఒక్కరికీ గుర్తు చేస్తోందని చెప్పారు. అలాగే ప్రధాన వేదికకు తెలుగు భాషాభివృద్ధి కోసం గణనీయ కృషి చేసిన రామోజీరావు పేరు పెట్టడం కూడా అభినందనీయమన్నారు. ఈ మహాసభలకు విచ్చేసిన అతిథులకు, పాల్గొంటున్న తెలుగుభాషాభిమానులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మహా సభలు విజయవంతం అవ్వాలని కోరుకుంటూ నిర్వాహకులకు సీఎం చద్రబాబు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# మహిళలకు స్వయంఉపాధి

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా గత ప్రభుత్వ హయాంలో గాడితప్పిన పాలనను పరుగులు పెట్టిస్తోంది కూటమి ప్రభుత్వం. అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే కోల్పోయిన పరిశ్రమలు తిరిగి రప్పించడంతో పాటు ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. తొలినెలలోనే సామాజిక పింఛన్లు వెయ్యికి పెంచడం, గత ప్రభుత్వం మూసేసిన అన్నాక్యాంటీన్లు పునరుద్ధరించింది. ఇప్పటికే ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీని నెరవేర్చి మహిళల్లో ఆనందోత్సాహాలు నింపిన కూటమి ప్రభుత్వం.. తాజాగా వారికి మరో బంపర్ ఆఫర్ ఇవ్వనుంది. ఆర్థికంగా బాసటగా నిలిచేందుకు కొత్త పథకం అందుబాటులోకి తెచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇక సీఎం చంద్రబాబు ఆమోదం పొందిన వెంటనే ఈ కింది పథకాలు మహిళలకు అందుబాటులోకి రానున్నాయి..

గత వైసీపీ పాలనలో సంక్షేమ పథకాలు, ప్రత్యేక రాయితీలు లభించక డీలా పడిన బీసీ వర్గాలకు ఊరట కలిగించేందుకు కొత్త పథకాలు తీసుకురాబోతోంది కూటమి ప్రభుత్వం. ప్రధానంగా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ఆయా పథకాలకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించారు బీసీ సంక్షేమ శాఖ అధికారులు. సీఎం చంద్రబాబు ఆమోదం ముద్ర పొందిన వెంటనే



పథకాలు అమలు చేయాలని భావిస్తున్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ, యువతకు జనరిక్ మందుల షాపుల ఏర్పాటు సన్నాహాలు మొదలయ్యాయి. దీని ద్వారా బీసీ వర్గాలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించబోతున్నాయి.

**ఉచిత స్వయంఉపాధి శిక్షణ..**

2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం బీసీలకు అందించిన పథకాలను తిరిగి తీసుకురావాలని సంకల్పించింది కూటమి ప్రభుత్వం. మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని బీసీ సంక్షేమ శాఖను ఆదేశించింది. మహిళలకు స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చేందుకు పలు సంస్థల నుంచి టెండర్లను ఆహ్వానించింది. నైపుణ్యాభివృద్ధితోనూ ఒప్పందాలు పూర్తయినట్లు సమాచారం. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 80 వేల మంది బీసీ మహిళలకు లబ్ధి చేకూరనుంది. 90 రోజుల టైలరింగ్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు ఒక్కొక్కరికి రూ.24 వేలు విలువగల కుట్టుమిషన్ ఉచితంగా అందించనుంది ప్రభుత్వం. ఇప్పటికే ఓబీఎంఎస్ సైట్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానించేందుకు సన్నాహాలు ప్రారంభించింది.

**యువతకు జనరిక్ షాపులు..**

ఉన్న ఊళ్లో ఉద్యోగం దొరక్క, సిటీలకు వెళ్లే తాహతు లేక నిరుద్యోగులుగా మిగిలిపోయిన యువతకు శుభవార్త అందించనుంది ఏపీ సర్కారు. నేరుగా ప్రభుత్వ సాయంతో స్వయం ఉపాధి పొందేందుకు ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నగరాలు, పట్టణాలు, మండలాల్లో నివసించే నిరుద్యోగ బీసీ యువతకు జనరిక్ షాపులు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించనుంది. జనరిక్ మందుల వాడకం పెరిగేలా చేస్తూనే బీఫార్మసీ, ఎంఫార్మసీ చదివి ఖాళీగా ఉన్న వారికి బీసీ సంక్షేమశాఖ తరపున రూ.8 లక్షల రుణం అందించనుంది. ఇందులో రూ.4 లక్షలు సబ్సిడీగా ఇస్తారని తెలుస్తోంది. సీఎం అనుమతి పొందిన వెంటనే బీసీ కార్పొరేషన్ ద్వారా ఈ పథకాలు అమలులోకి రానున్నాయి.

# సినీ ప్రముఖులపై సంచలన వ్యాఖ్యలు చేసిన బొత్స సత్యనారాయణ

**విశాఖపట్నం:** సినీ ప్రముఖులపై మండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిను, ఇప్పుడూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరకు సినిమా ప్రముఖులు వెళ్లి కలిశారని చెప్పారు. సినిమా రంగం వాళ్లు అవకాశ వాదులని ప్రజలు అనుకుంటున్నారని విమర్శించారు. సినిమాల బెనిఫిట్ షోలు కావాలని తాను చెప్పను..వద్దని చెప్పను.. ఏ నిర్ణయాన్ని కూడా తాను చెప్పనని బొత్స సత్యనారాయణ అన్నారు. ప్రశ్నిస్తానని చెప్పిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఇప్పుడు ప్రభుత్వ తప్పులను ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రెండు సార్లు తనను కలిశారని.. పవన్ కల్యాణ్, నారా లోకేష్ కూడా గతంలో తనను కలిశారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ నేతలు లేనిపోనివి సృష్టిస్తారని.. మంత్రి శ్రీనివాస్ మీద ఎవరైతే ప్రచారం చేస్తున్నారో వాళ్లనే అడగాలని అన్నారు. శ్రీనివాస్‌ను బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తమ రాజకీయ ప్రత్యర్థి..శ్రీనివాస్ గెలిచింది.. నా తమ్ముడు మీద అని గుర్తుచేశారు. పవన్ కల్యాణ్ పర్యటనలో నకిలీ ఐపీఎస్ వస్తే ఏం చేస్తున్నారని అన్నారు. తప్పు జరిగితే తోలు తీస్తానన్న




పవన్ కల్యాణ్ మాటలు ఏమైపోయాయన్నారు. నకిలీ ఐపీఎస్ అధికారితో పోలీసులు ఫొటోలు తీసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఏపీ డీజీపీ ద్వారకా తిరుమల రావు అంటే గౌరవం ఉంది..ఆయనకు పదవి వచ్చిన తర్వాత డీజీపీ అనే సంగతి మర్చిపోయారని విమర్శించారు. డీజీపీ తమ ఫోన్ ఎత్తడానికి కూడా భయపడిపోతున్నారని చెప్పారు. బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి అక్కడో మాట.. ఇక్కడో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. జమిలీ ఎన్నికలు వస్తాయని గతంలో చంద్రబాబు చెప్పారని.. తాము ఎప్పుడూ జమిలీ ఎన్నికల గురించి మాట్లాడలేదని బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు.

**విద్యుత్ చార్జీల భారం ప్రభుత్వమే భరించాలి..**

విద్యుత్ చార్జీల పెంపు భారం ప్రభుత్వమే భరించాలని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. చార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. సూపర్-6 హామీలు ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. విద్యుత్ చార్జీల పెంపు భారం ప్రజలపై వేయొద్దని చెప్పారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా..కూటమి ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెబుతోందని మండిపడ్డారు. విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని జనవరి 3వ తేదీన నిరసన చేయాలని ముందు నిర్ణయం తీసుకున్నామని.. కానీ, విద్యార్థులకు పరీక్షలు ఉన్నందున ఈ కార్యక్రమాన్ని జనవరి 29వ తేదీకు వాయిదా వేశామని తెలిపారు. తెచ్చిన అప్పులను కూటమి సర్కార్ ఏమి చేస్తుందో అర్థం కావడం లేదని అన్నారు. సూపర్-6 హామీలు ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు.

# విద్యుత్ భారాల పాపం జగన్ రెడ్డిదే..

**అమరావతి:** విద్యుత్ భారాల పాపం వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిదే అని పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆరోపించారు. గత ఐదేళ్లతో విద్యుత్ ఉత్పత్తి సంస్థలను జగన్ రెడ్డి నిర్వీర్యం చేశారని విమర్శించారు. విద్యుత్ కొనుగోలు పేరుతో హిందూజాకు రూ.1400 కోట్లు ముట్టజెప్పి... కేపీహెచ్‌బీలో 10 ఎకరాలు జగన్ బినామీలు కొట్టేశారని ఆరోపించారు. విద్యుత్ రంగంలో రూ.50 వేల కోట్లు జగన్ అప్పులు పెట్టారని విమర్శించారు. ఒక్క విద్యుత్ రంగంలోనే జగన్ మోహన్ రెడ్డి రూ.1,29,500 కోట్లు నష్టాన్ని పెట్టి వెళ్లారని అన్నారు. 2014 %-% 2019లో చంద్రబాబు పాలనలో మిగులు విద్యుత్ ఉత్పత్తి చేసి జగన్ చేతిలో పెట్టి వెళ్లారని మండిపడ్డారు. ఏపీని లోటు విద్యుత్ నుంచి మిగులు విద్యుత్‌గా సీఎం చంద్రబాబు మార్చారని అన్నారు. పోలవరం 2021లో పూర్తి చేసి ఉంటే విద్యుత్ ఆదా అయ్యేదని తెలిపారు. హిందూజాకు రూ.1400 కోట్లు జగన్ అప్పనంగా ఇచ్చారని మంత్రి కొలుసు పార్థసారథి ఆరోపించారు.



## వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది

-మొదటిపేజీ తరువాయి

బిల్డింగ్స్ విషయాల్లో చిత్తశుద్ధితో పరిష్కార మార్గాలు వెతుకుతున్నామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. టీడీపీ నాయకత్వాన్ని బలహీనపరచాలని వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ప్రస్తుతం ఉత్తరాంధ్రలో మంచి వాతావరణం ఉందన్నారు. వైసీపీ బలహీన పడటంతో కొత్త రకం డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. బొత్స సత్యనారాయణను కాకా పట్టామనడం అసత్య ప్రచారమేనని చెప్పారు. 175 అసెంబ్లీ స్థానాల్లో 88మంది కొత్త అభ్యర్థులకు పట్టం కట్టారంటే అది టీడీపీపై ఉన్న నమ్మకమని చెప్పారు.ప్రతిపక్ష హోదా కూడా దక్కని వైసీపీ పార్టీ ఆలోచనా విధానం ఇప్పటికైనా మారాలని అన్నారు. భవిష్యత్తులో విజయనగరం జిల్లాను ఆదర్శ జిల్లాగా మారుస్తామని చెప్పారు. వైసీపీ తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దన్నారు. బొత్స సత్యనారాయణ భూ దందాలు, భూ కబ్జాలు తమ దృష్టికి వచ్చాయని మంత్రి శ్రీనివాస్ తెలిపారు.

## డిజిటల్ అరెస్ట్ అనేదే లేదు

-మొదటిపేజీ తరువాయి



సంఖ్య విపరీతంగా పెరుగుతోందని అన్నారు. ఈ ఏడాది సైబర్ క్రైమ్ కు సంబంధించి 916 కేసులు నమోదు చేశామని డీజీపీ వెల్లడించారు. 2024లో సైబర్ నేరాల ద్వారా మోసగాళ్లు రూ.1,229 కోట్లు తస్కరించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో అభ్యంతకర పోస్టులు పెట్టడంపై ఇప్పటిదాకా 572 కేసులు నమోదు చేశామని, ఆయా కేసుల్లో నిందితులపై రౌడీ షీట్ తరహాలో సైబర్ షీట్ తెరుస్తామని చెప్పారు. మార్చి 31 నాటికి కమాండ్ కంట్రోల్ కార్యాలయంతో 1 లక్ష సీసీ కెమెరాలను అనుసంధానం చేస్తామని చెప్పారు. ఇప్పటికే 25 వేల సీసీ కెమెరాలను వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం తీసుకువచ్చిన 'ఈగల్' వ్యవస్థ గంజాయి, డ్రగ్స్ కేసుల్లో ప్రజల్లోకి బలంగా వెళుతోందని అన్నారు. గంజాయి కాకుండా ఇతర పంటలు సాగు చేయాలని గిరిజనులకు చెబుతున్నామని డీజీపీ వెల్లడించారు. ఇక, దేశంలో తొలిసారిగా ఏపీలోనే 'స్మార్ట్ పోలీస్ ఏఐ'ని ఉపయోగిస్తున్నామని తెలిపారు. ఏలూరు జిల్లా పోలీసులు 'స్మార్ట్ పోలీస్ ఏఐ'ని ప్రారంభించారని వివరించారు. నేరాల నమోదు నుంచి కేసు విచారణ వరకు 'స్మార్ట్ పోలీస్ ఏఐ' సాంకేతికత సాయం తీసుకుంటున్నట్టు వెల్లడించారు. విజయవాడలో ట్రాఫిక్, ప్రజా రద్దీ నియంత్రణకు ఏఐ సాంకేతికత ఓ అస్త్రంలా ఉపయోగపడుతుందని తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భద్రతా వలయంలోకి నకిలీ ఐపీఎస్ చొరబడడం పట్ల విచారణ జరుపుతున్నామని డీజీపీ ద్వారకా తిరుమలరావు వెల్లడించారు. భూ కబ్జాలు, ఇసుక అక్రమ తవ్వకాలు, రేషన్ బియ్యం అక్రమ రవాణాపై పీడీ యాక్ట్ కేసులు పెడతామని స్పష్టం చేశారు.

## వారిని ఎలా నియంత్రించాలో తెలుసు.. చేసి చూపిస్తాం



-మొదటిపేజీ తరువాయి

కొట్టారని.. జవహర్ బాబుకు హైబీపీతో పాటు ఆరోగ్య సమస్యలు ఉన్నాయన్నారు. ఎవరి మీదైనా దాడి చేస్తే గత ప్రభుత్వంలా చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఇష్టారాజ్యంగా అధికారులపై దాడి చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఘటనా స్థలానికి సీఐ వెళ్తే తప్ప పరిస్థితి కంట్రోల్ కాలేదన్నారు. అహంకారంతో దాడి చేస్తే తోలు తీసి కూర్చోపెడతామని హెచ్చరించారు. వైసీపీ నేతలకు అహంకారంతో కళ్ళు నెత్తికెక్కాయన్నారు. ఇది కూటమి ప్రభుత్వం.. వైసీపీ కాదని గుర్తుపెట్టుకోవాలన్నారు. "మాకు మిమ్మల్నిఎలా నియంత్రించాలో తెలుసు.. చేసి చూపిస్తాం" అని స్పష్టం చేశారు. ఎస్సీ ఎస్టీ అని కాదు ఎవరైనా సరే ఆధిపత్యధోరణిలో ఎవరి మీద చేసినా ఇలాగే స్పందిస్తామన్నారు. పరారిలో ఉన్నవారి కోసం పోలీసులు గాలిస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు.

**కులం పేరుతో దూషణలా..**

రాయలసీమలో మహిళలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. వైసీపీకి 11 సీట్లు వచ్చినా వారి అహంకారం తగ్గలేదన్నారు. కూటమి నాయకులు కూడా ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. జవహర్ బాబును భయపెట్టి చంపుతాం అని బెదిరించారని.. ఇలాంటి నాయకులు ఎన్నికల్లో పాల్గొనాలి అంటే భయం రావాలన్నారు. జవహర్ బాబు కుటుంబానికి భరోసా ఇస్తున్నామన్నారు. ఒక మండలానికి అధికారిని కులం పేరుతో దూషించడం పరిపాటి అయిపోయిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. పులివెందుల ప్రాంతంలో ఒక రైతుకుటుంబం ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని.. రైతు కుటుంబం ఆత్మహత్యపై విచారణ జరుగుతోందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు. కాగా.. ఈరోజు ఉదయం గన్నవరం నుంచి కడప విమానాశ్రయానికి చేరుకున్న పవన్‌కు జిల్లా అధికారులు స్వాగతం పలికారు. కడప విమానాశ్రయం నుంచి రిమ్స్‌కు వెళ్లి.. గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబును పవన్ కళ్యాణ్ పరామర్శించారు.

వైసీపీ నేతల దాడిలో గాయపడ్డ ఎంపీడీవోను పరామర్శించిన పవన్ కల్యాణ్

వైసీపీ నేతల దాడిలో గాయపడి కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబును ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరామర్శించారు. అంతకు ముందు గన్నవరం విమానాశ్రయం నుంచి కడప ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా రిమ్స్ ఆసుపత్రికి బయల్దేరారు. ఆసుపత్రిలో జవహర్ బాబును పరామర్శించిన తర్వాత... దాడి ఘటన గురించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. జవహర్ బాబు ఆరోగ్య పరిస్థితి గురించి పవన్ కు వైద్యులు వివరించారు. మరోవైపు ఎంపీడీవోపై దాడి చేసిన ఘటనలో ప్రధాన నిందితుడు సుదర్శన్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జవహర్ బాబు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. 13 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు.

## పవన్ కల్యాణ్ పర్యటనలో నకిలీ ఐపీఎస్ అధికారి.. ప్రభుత్వం సీరియస్

**అమరావతి :** ఏపీ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు, మక్కువ మండలంలో పర్యటన సందర్భంగా నకిలీ ఐపీఎస్ పాల్గొనడం చర్చాంశనీయంగా మారింది. ఈ ఘటనపై ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా దృష్టిని సారించి విచారణకు ఆదేశాలు జారీ చేసింది. విజయనగరం జిల్లా గరివిడికి చెందిన మాజీ సైనికుడు బలివాడ సూర్యప్రకాష్ నకిలీ ఐపీఎస్ అధికారి అవతారం ఎత్తి పవన్ కల్యాణ్ పర్యటనలో బందోబస్తులో పాల్గొన్నాడు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో హోం మంత్రి వంగలపూడి అనిత స్పందించారు.

# సంపాదకీయం

## ఉనికి కోసం కాంగ్రెస్ ఉరుకులాట

'ఉనికిని కాపాడుకోవాలా? పూర్వవైభవం సంపాదించడానికి దారులు వెతకాలా?'.. భారత పూర్వ పాలకపక్షం కాంగ్రెస్ పార్టీని ఇప్పుడు పీడిస్తున్న కీలక ప్రశ్నలివే. దక్షిణాదిన గుండెకాయ వంటి ప్రధాన రాష్ట్రం తెలంగాణలో పదేండ్ల విరామం తర్వాత 2023 శీతాకాలంలో జరిగిన ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన ఈ జాతీయపక్షానికి 2024 వేసవి నుంచి అన్నీ ఎన్నికల ఎదురుదెబ్బలే తగిలాయి. దశాబ్దం తర్వాత లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ గుర్తింపు పొందింది. ఎట్టకేలకు రాహుల్‌గాంధీ ప్రతిపక్ష నేత అయ్యారు. గత రెండు పార్లమెంటు ఎన్నికల్లో వరుసగా 44, 52 సీట్లకే పరిమితమైన ఆ పార్టీ పదేండ్లలో జాతీయపక్షమా? ప్రాంతీయపక్షమా? అంటే చెప్పలేని స్థితికి చేరుకున్నది. పార్లమెంటు లోపల, బయటా బాధ్యత గల, శక్తిమంతమైన ప్రతిపక్ష పాత్ర పోషించలేక చతికిలపడింది. 2019 లోక్‌సభ ఎన్నికల నాటికి కాంగ్రెస్ అధ్యక్ష పదవిలో ఉన్న రాహుల్‌గాంధీ ఆ పార్టీ బలాన్ని ఆయన కనీసం పది సీట్లు కూడా పెంచలేకపోయారు. అంతేకాదు, లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఆరు నెలలకు పైగా ఉండి రాహుల్ గాంధీ సంపాదించి పెట్టినవన్నీ పరాజయాలే. 2023లో కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం రాహుల్, కాంగ్రెస్ కలలకు ఊతమిచ్చింది. కర్ణాటక ఎన్నికల్లో మాదిరిగానే ప్రజలను మాయజేసే హామీలతో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్పశాతం ఓట్ల తేడాతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆది నుంచీ ఊహించని రీతిలో ముందుకుసాగుతున్నది. రేవంత్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి కావడంతో పాలకపక్షంగా ఆ పార్టీని కొత్త దారిలో పడేసింది. అంతేకాదు, ఈ రెండు చోట్లా పరిపాలన గాడితప్పింది. జనంలో వ్యతిరేకత రోజురోజుకు పెరుగుతోంది. కర్ణాటకలో సిద్ధరామయ్య నానా పాట్లు పడుతుండగా, తెలంగాణలో రేవంత్‌రెడ్డి తప్పుడు నిర్ణయాలతో తాను ఇబ్బంది పడుతూ.. పార్టీని ఇబ్బందుల్లోకి నెడుతున్నారు. సొంత రాజకీయ ప్రయోజనాలే తప్ప పార్టీ, ప్రజల క్షేమం ఆయనకు పట్టడం లేదు. దేశవ్యాప్తంగా ఎంపీ సీట్లు దాదాపు రెట్టింపు కావడంతో పాటు హర్యానాలోని పది సీట్లలో సగం స్థానాలు గెలుపొందడంతో రాహుల్‌గాంధీ అండ్ కోకు ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు నల్లేరుపై బండిలా కనిపించింది. కానీ, కాంగ్రెస్ ఘోర పరాజయం పాలవడం పార్టీ అగ్రనేతలు, కార్యకర్తలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇం డియా కూటమి పార్టీలకు అక్కడ ఒకటీ అరా సీట్లు కూడా ఇవ్వకపోవడం, ఆప్‌తో సీట్ల సర్దుబాటు లేకపోవడం హస్తం పార్టీని చావుదెబ్బతీసింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ నేతల్లో కల్పించిన అత్యాశకు హర్యానా ఫలితాలు సగం తెరదింపాయి. ఆ తర్వాత జరిగిన మహారాష్ట్ర ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి జీవితకాల గుణపాఠం నేర్పాయి. మాజీ సీఎంలు ఉద్ధవ్ ఠాక్రే, శరద్ పవార్‌ల పార్టీలతో కలిసి కూటమిగా బరిలోకి దిగిన కాంగ్రెస్‌కు 12.42 శాతం ఓట్లు, కేవ లం 16 సీట్లు దక్కాయి. కాంగ్రెస్‌కు చివరి కంచుకోటగా పరిగణించే మహారాష్ట్రలో ఇంత తక్కువ సీట్లు రావడం పార్టీ అహంకారానికి గొప్ప ముగింపు. రాజకీయ వ్యాఖ్యాత శేఖర్ గుప్తా విశ్లేషించినట్టు కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం తన ఉనికిని కాపాడుకోవడానికి, పూర్వ వైభవం సంపాదించడానికి మధ్య ఊహల్లో కొట్టుమిట్టాడుతోంది. ఓ వైపు మహారాష్ట్రలో ఘోర పరాజయం, మరోవై పు వయనాడ్ ఉప ఎన్నికలో ప్రియాంక గెలుపు కాంగ్రెస్‌కు ఊరటో, కొత్త మలుపునకు సంకేత మో అర్థం కాని పరిస్థితి. పార్లమెంట్‌కు తొలిసారి ఎన్నికయ్యాక అన్న రాహుల్ వెన్నంటి ఉండటమే ప్రియాంక రాజకీయ కార్యకలాపంగా మారింది. ఈ సంక్షోభ సమయంలో బెళగావిలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం పార్టీకి చూపించే దారిపై కూడా ఎవరికీ పెద్దగా ఆశలు లేవు. మొత్తం మీద లోక్‌సభలో కాంగ్రెస్‌కు ప్రతిపక్షనేత పదవి దక్కిన 2024 సంవత్సరం ఆ పార్టీకి తీవ్ర ఆశాభంగాన్నే మిగిల్చింది. కర్ణాటక, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వాల పాలన చూస్తే కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రావడం సరికదా, కనీసం ఉనికిని కాపాడుకోవడం కూడా చాలా కష్టమనిపిస్తున్నది. అందుకే, కాంగ్రెస్ నాయకత్వం వద్దు మొర్రో అని ఇండియా కూట మి భాగస్వామ్యపక్షాలు గత కొన్ని వారాలుగా బాహాటంగా చెప్తున్నాయి. పరాజయానికి సంకేతంగా మారిన రాహుల్‌గాంధీ స్థానంలో పశ్చిమబెంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధ్యక్షురా లు మమతా బెనర్జీని తీసుకొస్తేనే ఇండియా కూటమికి మేలనే అభిప్రాయం బలపడుతున్నది. చివరికి కాంగ్రెస్‌కు 140 ఏండ్లు నిండే 2025 సంవత్సరమే దాని భవితవ్యాన్ని తేల్చివేసే పరీక్షా సమయం.

# సినీసరస్వతీ ప్రియపుత్రుడు

పింగళి నాగేంద్రరావు... తెలుగు సినిమా రంగంతో విడదీయరాని బంధం, సంబంధం అనుబంధం ఉన్న గొప్ప రచయిత. తెలుగు సినిమా రచయిత మాత్రమే కాదు. పాత్రికేయుడు, నాటక రచయిత కూడా. కృష్ణా పత్రిక, శారద పత్రికల్లో ఆయన ఉపసంపాదకుడుగా పనిచేసాడు. వింధ్య రాణి, నా రాజు, జేబున్నీసా, మేవాడు రాజ్య పతనం, క్షాత్ర హిందు, నా కుటుంబం, గమ్మత్తు చావు తదితర నాటకాలు ఆయన రాసినవే. అయన ఒక రచయితగా తెలుగు సినీ రంగానికి చేసిన సేవ మరిచిపోలేనిది. సినిమా సంభాషణలలో కొత్త హాస్య పదాలు సినిమాలలో కొత్త పాత్రలు సృష్టించి మరెన్నో ప్రయోగాలు చేసి సినీ సాహిత్య స్వరూపాన్ని మార్చివేసిన సినీ సరస్వతీ పుత్రుడు. జానపదమైనా, పౌరాణికమైనా, సాంఘికమైనా జానపదులు సైతం మెచ్చే సరళభాషను ఉపయోగించిన సినీ ఆదికవి. "సాహసం శాయరా డింభకా", "చూపులు కలిసిన శుభవేళ", "లాహిరి లాహిరి లాహిరిలో", "అహ నా పెళ్ళంట" వంటి సినిమాల పేర్లు పింగళి పాటల్లోనుంచి తీసుకున్నవే. 1939లో తీసిన గుణ సుందరి సినిమాలో పింగళి రాసిన 'శ్రీతులసి ప్రియతులసి జయమునీయవే' పాట నేటికీ మంగళ హారతి గా పాడుకోవడం వింటూనే ఉన్నాం. పింగళి నాగేంద్రరావు 29 డిసెంబరు 1901న శ్రీకాకుళం జిల్లా రాజాం పట్టణంలో జన్మించాడు. నాగేంద్రరావు తండ్రి గోపాలకృష్ణయ్య, తల్లి మహాలక్ష్మమ్మ. పింగళి బాల్యం, విద్యాభ్యాసం మచిలీపట్నంలోనే జరిగింది. పింగళి చిన్నతనంలోనే సాహిత్యంతోబాటు వృత్తి విద్యలను కూడా అధ్యయనం చేశారు. పింగళి లోని సాహిత్య పిపాసను గమనించిన భోగరాజు పట్టాభి సీతారామయ్య, మట్నూరి కృష్ణారావు పింగళిని ప్రోత్సహించారు. 1917లో పింగళి మెకానికల్ ఇంజనీరింగ్ లో డిప్లొమా తీసుకున్నాడు. తరవాత మచిలీపట్నంలోనే కొంతకాలం ఉపాధ్యాయునిగా పనిచేశాడు. 1918లో ఖరగ్పూర్ రైల్వే వర్క్ షాపులో అప్రంటీసుగా చేరాడు. ప్రముఖ యోగా గురువు బులుసు రామజోగారావు ఉపన్యాసాలకు ప్రభావితుడై 1920లో రైల్వే ఉద్యోగానికి రాజీనామా చేసి పింగళి జాతీయోద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. ఆయన దివ్యజ్ఞాన సమాజం (థియోసాఫికల్ సొసైటీ) సభ్యుడిగా నమోదై ఉత్తర భారత దేశ మంతా పర్యటించి సబర్మతీ ఆశ్రమంలోచేరి బ్రహ్మచర్యం పాటించాలని నిర్ణయించుకుని జీవితాంతం బ్రహ్మచారిగా వుండిపోయాడు. కొంతకాలం కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యకర్తగా వ్యవహరించాడు. అప్పుడే 'జన్మభూమి' అనే దేశభక్తి పద్యకావ్యాన్ని రచించారు. ఫలితంగా బ్రిటీష్ ప్రభుత్వాధికారులకు ఆగ్రహానికి గురై, పింగళి జైలు పాలు కావాల్సి వచ్చింది. విడుదలయ్యాక పట్టాభి సీతారామయ్య



సలహా మేరకు 1923లో 'శారద' అనే పత్రికకు సహసంపాదకుడుగా చేరి తన సాహిత్య రచనా వ్యాసంగం మీద దృష్టి సారించాడు. అదే సమయంలో బెంగాలి నాటకకర్త డి.ఎల్.రాయ్ రచించిన 'మేవార్ పతన్', 'పాషాణి' నాటకాలను తెలుగులోకి అనువదించాడు. అనువాద నాటకాలు కృష్ణాపత్రికలో ధారావాహికలుగా వెలువడ్డాయి. అదే స్ఫూర్తితో 'జేబున్నీసా', 'వింధ్యరాణి', 'నారాజు', 'క్షాత్రహిందూ', 'ఒకే కుటుంబం' వంటి నాటకాలను రాసి నాటక రచయితగా మంచి పేరు సంపాదించాడు. వాటిలో 'ఒకే కుటుంబం' నాటక రచనకు 1939లో నవ్యసాహితి సమితి సంస్థ ఉత్తమ నాటక రచనా బహుమతిని ప్రదానం చేసింది. విజయా సంస్థకు ఇరవై సంవత్సరాల సుదీర్ఘకాలం ఆస్థాన కవిగా భాసిల్లిన సాహిత్య వేత్త పింగళి. 1955 లో మిస్సమ్మలో లీల పాడిన రావోయి చందమామ మా వింత గాథ వినుమా, ఏమిటో ఈ మాయ ఓ చల్లని రాజా వెన్నెల రాజా అనే పాటలు ఇప్పటికీ బహుళ వ్యాప్తంగా ఉన్నాయి. మిస్సమ్మ పాత్రకోసం పింగళి ఆత్మాభిమానం, పెంకితనం, తలబిరుసుతనంతో కూడిన సంభాషణలు రచించాడు. పాండవుల వేషాలకు తగిన వారు దొరక లేదని, పాండవుల ప్రస్తావన అడుగడునా వస్తూనేవున్నా వారు తెరమీద కనపడకుండా పింగళి చిత్రకథను రూపొందించి హిట్ చేసిన పౌరాణిక సినిమా 'మాయాబజార్'. భారతీయ సినీ స్వర్ణోత్సవం సందర్భంగా సి ఎన్ ఎన్, ఐ బి ఎన్ సంస్థ వంద ఆల్ టైం గ్రేట్ భారతీయ సినిమాల గుర్తింపుకోసం సర్వే నిర్వహిస్తే, మాయాబజార్ సినిమా ప్రథమ స్థానంలో నిలిచింది. ఘటోత్కచ రాక్షస గణం లోని గురువు పేరును చినమయ అని నామకరణం చేశాడు. పింగళి... "మాయ" తెలుగు పదానికి 'బజార్' అనే ఉర్దూ పదం చేర్చి పౌరాణిక చిత్రానికి మకుటంగా పెట్టడం, ఎక్కడా 'బజార్' అనే పదాన్ని చిత్రంలో రానీయకుండా జాగ్రత్తపడడం పింగళి రచనా సామర్థ్యానికి ఉదాహరణ. ఈ సినిమా అద్భుత విజయాలను నమోదు చేసిన విషయం అవగతమే. ఈ సినిమాను తెలుగు, తమిళ భాషల్లో యేకకాలంలో నిర్మించిన సంగతి కూడా తెలిసిందే. ఈ సినిమాలో సత్యపీఠం, ప్రియదర్శిని, తస్మదీయులు, దుష్టచతుష్టయము, జియ్యా, వీరతాళ్ళు, రత్నగింబళి, గిల్పం, శాకంబరీ దేవి ప్రసాదం వంటి కొత్త పదాలను పింగళి ప్రవేశపెట్టాడు. 'ఎవరూ కనిపెట్టకుండా మాటలెలా పుడతాయి' అంటుండే వారు. 'రసపట్టులో తర్కం కూడదు', 'భలే మామా భలే', 'ఇదే మన తక్షణ కర్తవ్యము' వంటి మాటల్ని కూడా ప్రయోగాత్మకంగా వాడగా, నేటికీ అవి వాడుకలో వుండటం విశేషం.. 1958లో పింగళి నాగేంద్రరావు జయంతి సంస్థ కె.వి.రెడ్డి దర్శకత్వంలో నిర్మించిన 'పెళ్లినాటి ప్రమాణాలు' చిత్రానికి, 1960 లో సారణీ వారి 'మహాకవి కాళిదాసు' సినిమాకి కథ, మాటలు, పాటలు సమకూర్చారు. 1959లో విజయావారి 'అప్పుచేసి పప్పుకూడు' సాంఘిక కామెడీ చిత్రానికి పాటలు మాత్రం రాశారు. 'మహాకవి కాళిదాసు' చిత్రం జాతీయ స్థాయిలో ఉత్తమ చిత్రంగా రజత పతాకాన్ని పొందింది. తమిళంలోని 'జగదల్ ప్రతాపన్' చిత్రాన్ని స్ఫూర్తిగా తీసుకొని విజయా సంస్థ 1961లో 'జగదేకవీరుని కథ' అనే చిత్రాన్ని నిర్మించింది. ఈ చిత్రంలో పౌరాణిక అంశాలను మేళవిస్తూ పింగళి ఈ చిత్రానికి నవరస భరితంగా రచన చేశారు..1962లోనే బి.ఎస్. రంగా నిర్మించిన 'మహామంత్రి తిమ్మరుసు' చిత్రానికి కథ, మాటలు పాటలు పింగళి సమకూర్చారు. ఈ చిత్రానికి జాతీయ స్థాయిలో రాష్ట్రపతి రజత పతకం దక్కింది. గుమ్మడి చలనచిత్ర జీవితంలో ఈ చిత్రం ఒక కలికి తురాయి. 1963లో కె.వి.రెడ్డి జయంతి పిక్చర్స్ బ్యానర్ మీద 'శ్రీకృష్ణార్జున యుద్ధం' చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రానికి కథ, మాటలు, పాటలు పింగళి సమకూర్చాడు. అర్జునుడు వేసే వేషానికి సరదాగా 'అజిభీదఫపా స్వాములు' అని అర్జునుని వివిధ నామాలను గుర్తుచేస్తూ పేరు పెట్టాడు పింగళి. 'సి.ఐ.డి' (1965), రాజకోట రహస్యం' (1971) చిత్రానికి, 'శ్రీకృష్ణసత్య' (1971) చిత్రానికి పింగళి మాటలు, పాటలు సమకూర్చారు. ఎన్ టి ఆర్ 1977లో నిర్మించిన 'చాణక్య చంద్రగుప్త' సినిమాకు చివరి సారిగా పింగళి కథ, మాటలు సమకూర్చాడు. పింగళి నాగేంద్రరావు 1971 మే 6న కన్నుమూశాడు.

# మానవాళిని కుదిపేయనున్న పెనుసవాళ్లు

ప్రపంచ జనాభా 2024కు విడ్కోలు పలుకుతూ రానున్న 2025లోకి కోటి ఆశలతో ప్రవేశిస్తూ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపడానికి ఎదురు చూస్తున్నది. ఐక్యరాజ్యసమితి 80వ వ్యవస్థాపక సంవత్సరం–2025లోకి అడుగిడుతున్న సంధికాలంలో ఉన్న ప్రపంచ మానవాళిని పలు ప్రమాదకర విపత్తులు, సంక్షోభాలు వేధించనున్నాయని ఊహించడమే అతి కష్టంగా కనిపిస్తున్నది. 2025 ఏడాదిలో కోప్–30 సదస్సుకు బ్రెజిల్ ముస్తాబు అవుతున్నది. మరో వైపు ఉక్రెయిన్– రష్యా, ఇజ్రాయిల్–పాలస్తీనా యుద్ధాలతో పాటు సిరియా, సుడాన్ సంక్షోభాలు ప్రపంచ జనాభాపై తీవ్ర ప్రభావాన్ని చూపుతూ 2025లోనైనా కాల్పుల విరమణలతో చక్కటి పరిష్కారాలు దొరకాలని ఆశ పడుతున్నది. సుస్థిరాభివృద్ధికి అవసర పెట్టుబడులు, వాతావరణ ప్రతికూల మార్పుల సాధికారత చర్చల వేదికగా కోప్–30 సదస్సు ఏర్పాట్లు, లింగ సమానత్వ సమస్యలను చర్చించే 4వ ప్రపంచ మహిళా సదస్సుకు 2025 నాటికి మూడు దశాబ్దాలు పూర్తి కావడం, రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఏర్పడిన ఐరాసకు 80 ఏండ్లు పూర్తి కావడం 2025 ఏడాది ప్రత్యేకతగా పేర్కొన వచ్చును. అత్యంత ప్రమాదకర మానవ హక్కుల హననాలను పరిచయం చేస్తున్న యుద్ధాలతో గాజాపై ఇజ్రాయిల్ మూకుమ్మడి దాడి, ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకు పడడంతో పాటు సూడాన్, సిరియా లాంటి దేశాల్లో హృదయవిదారక దుస్థితులు నెలకొని ఉన్నాయి. ఉక్రెయిన్ యుద్ధంతో 6.2 మిలియన్లు, గాజా దాడుల్లో 1.4 మిలియన్ల మహిళలు/పిల్లలు/వృద్ధులు శరణార్థులుగా మారడం చూస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా 110 మిలియన్ల బలవంతపు మానవ వలసలు జరిగాయి. శరణార్థుల్లో 50 శాతం వరకు ఉక్రెయిన్, సిరియా, అఫ్ఘానిస్థాన్ అభాగ్యుల ఉన్నట్లు తేలింది. ఈ ప్రాంతాల్లో మానవాళి, ముఖ్యంగా పిల్లలు, మహిళలు అత్యంత దయనీయ పరిస్థితుల్లో ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని కొన ఊపిరితో బతుకులు ఈడుస్తున్నారు. ఈ సంక్షోభాలతో ప్రపంచ జనాభా గత కొన్ని ఏండ్లు/మాసాలుగా ప్రభావితం కావడం, చమురు/ఆహార ధాన్యాలు/వంట నూనెల ధరలు చుక్కల్లోకి చేరడం గమనిస్తున్నాం. కనీసం 2025లోనైనా ఈ యుద్ధాలు, సంక్షోభాలకు సమాధానాలు దొరికి, ప్రభావిత జనాభా తిరిగి పూర్వపు స్థితికి చేరాలని కోరుకుంటున్నాం. సిరియాలో ఇటీవల అరాచక పాలన అంతం కావడంతో సత్వరమే ఆ దేశంలో న్యాయం, పునర్నిర్మాణం, వ్యక్తిగత స్వేచ్ఛ, సమాన అవకాశాల కల్పన జరగాలని ఎదురు చూస్తున్నాం. 2024లో హైతీ, మయన్మార్, యెమన్‌లలో ఏర్పడిన అస్థిరత్వానికి అంతర్జాతీయ చొరవతో పాటు 2025 చక్కటి పరిష్కారాలు చూపాలి. వాతావరణ ప్రతికూల మార్పుల కట్టడికి సంబంధించిన కోప్–30 సదస్సును 2025లో బ్రెజిల్, బేలెమ్‌లో నిర్వహించనున్న వేళ ప్రపంచ మానవాళి వేయి కళ్లతో ఎదురు చూస్తున్నది. కార్బన్ ఉద్గారాల కట్టడి, హరిత గృహ వాయువులను తగ్గించడం, భూతాపాన్ని పరిమితుల్లో అదుపు చేయడం,పర్యావరణ హిత వ్యవసాయ పద్ధతులను అనుసరించడం, ప్యారిస్ ఒప్పందం



ప్రకారం భూతాపాన్ని 1.5 డిగ్రీల లోపు కట్టడి చేయడం, అత్యధిక కార్బన్ ఉద్గారకాలకు కారణమైన దేశాలపై అదుపు బాధ్యతలను పెంచడం, శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గిస్తూ విద్యుత్ వాహనాలను ఉపయోగానికి ప్రాధాన్యం ఇవ్వడం లాంటి అంశాల అమలుకు 2025 వేదిక కావాలి. కలుషిత నీటితో 2.1 బిలియన్ల పేదలు బతుకులు ఈడుస్తున్నట్లు తేలింది. పురుషులతో సమానంగా మహిళలు, బాలికలకు ఉచిత నిర్బంధ విద్య, మాతాశిశు బాలికల ఆరోగ్య సంరక్షణ చర్యలు, మహిళలు/బాలికల కదలికలకు సమాన స్వేచ్ఛ ఇవ్వడం, బాలికలను కార్మికులుగా మార్చడాన్ని నిరోధించడం, బాలికలు/మహిళల అక్రమ రవాణాతో పాటు వేశ్య వృత్తిలోకి నెట్టడం, ఉద్యోగ ఉపాధుల్లో లింగ సమానత్వ వేతనాలు చెల్లించడం, మహిళలకు నిర్ణయాధికారాలు ఇవ్వడం, వంటింటి కుందేలును బయటకు రప్పించడం, మహిళా లోకానికి నాయకత్వ బాధ్యతలు అప్పగించడం లాంటి ప్రధాన అంశాల్లో చొరవ చూపడానికి 2025 వేదిక కావాలి. రెండవ ప్రపంచ యుద్ధం నేర్పిన గుణపాఠాల నేపథ్యంలో 1945లో ఐక్యరాజ్యసమితి ఏర్పాటు చేయడం చూసాం. నాటి నుంచి నేటి వరకు ప్రపంచవ్యాప్తంగా అనేక వాంఛనీయ, అవాంఛనీయ మార్పులు చోటు చేసుకున్నాయి. నేటి ప్రపంచ మానవాళి అవసరాలకు అనుగుణంగా ఐరాస తన పంథాను మార్చుకొని ప్రపంచ శాంతికి బాటలు వేయడానికి 2025లో నాంది పలకాలి. ఇప్పటి వరకు ఐరాస పాత్ర చాలా పరిమితంగానే ఉందని, రానున్న రోజుల్లో అయినా సకారాత్మక మార్పుల దిశగా తన పాత్రను నిర్వహించాల్సి ఉంది. నేడు జరుగుతున్న రెండు భీకర యుద్ధాలను అదుపు చేయడం, పలు దేశాల్లో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘన కట్టడి చేయడం లాంటివని తక్షణావసరాలుగా ఐరాస భావించి ముందడుగులు వేయాలి.

మనిషి స్థానాన్ని రోబోలు ఆక్రమించనున్నాయి. సాంప్రదాయ జీవనశైలి, వర్తక వ్యాపారాలను రానున్న రోజుల్లో కృత్రిమ మేధ లేదా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎంతో ప్రభావితం చేయనున్నది. పనిలో వేగం పెరగడానికి ఏఐ సాంకేతికలను సన్మార్గంలో వినియోగించాల్సి ఉన్నది. నేటి ఆధునిక డిజిటల్ ఏఐ యుగంలో శాస్త్ర సాంకేతిక ఆయుధాలను దుర్వినియోగం చేస్తే మానవాళికి ఎంతో నష్టం వాటిల్లనున్నది. నేటి యుగంలో ఏఐ అనువర్తనాలు లేని రంగం లేదు. పొద్దున లేవగానే పళ్లు తోసుకోవడం నుంచి హుమనాయిడ్ రోబోటిక్స్‌తో ఇంటి పనులు చేయించే వరకు ఏఐ తన పనితనాన్ని చూపుతున్నది. మనిషి చేస్తున్న ప్రతి పనిని ఏఐ చేయడానికి సిద్ధం అయ్యింది. అమెజాన్ కంపెనీ ఇప్పటికే 7.5 లక్షల రోబోలనా వివిధ పనులకు పురికొల్పడం జరిగిందనే విషయం తెలుసుకోవాలి. కొరియా ప్రాంతం వేడెక్కడం, అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నిక కావడం, దక్షణ చైనా సముద్రంలో పరిణామాలు, మిడిల్ ఈస్ట్‌లో చెలరేగుతున్న సంక్షోభాలలతో పాటు గత కొన్నేళ్లుగా మానవాళినా వెంటాజుతున్న పేదరికం, ఆకలి చావులు, ప్రజారోగ్య పరిరక్షణ, నీటి కాలుష్యం, నగరాల్లో గాలి కాలుష్యం, నేల ఎడారీకరణ, మానవ హక్కుల హననాలు, జీవ వైవిధ్య విధ్వంసాలు, అణ్వాయుధాల ప్రయోగాలు, దివ్యాంగుల సమస్యలు, ఆర్థిక అసమానతలు, అవిద్య, నిరుద్యోగం, హింస, విపత్తుల దాడి, మానవ వలసలు, బాలల హక్కులు, అవినీతి చెదలు, ఇస్లామిక్ తీవ్రవాదం లేదా ఉగ్రవాదం, వేర్పాటువాదం, సైబర్ నేరాల విష వలయాలు, అంటువ్యాధుల దాడి, కోవిడ్–19 లాంటి మహామ్మారుల ఆగమనాలు లాంటివి 2025లో తమ తీవ్ర ప్రతాపాన్ని చూపకముందే విశ్వ మానవాళి మేల్కొని, తమ కర్తవ్యాలను తెలుసుకొని, తమ సుస్థిర భవితను తామే రచించుకోవాలి. 2025 ఏడాదిని రానున్న చరిత్రలో గుర్తుంచుకునే విధంగా ప్రతి ఒక్కరి సాధికారత దిశగా పటిష్ట అడుగులు పడాలి. ఊహించిన సమస్యలతో పాటు ఊహించని విపత్తులు ఎప్పుడైనా, ఎక్కడైనా రావచ్చని, అప్రమత్తతతో ఉంటూ మానవ శ్రేయస్సుకు పునాదులు వేయాలి. గుడ్ బై ఓల్డ్ ఇయర్ 2024 బీ వెల్కమ్ టు న్యూ ఇయర్ 2025.

# సర్టిఫికెట్లు అందక ఉన్నత చదువులకు వెళ్లలేక
# బేల్దారి పనులు చేస్తూ నిరసన





**డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న 3580కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలి**

**యువగలం పాదయాత్రలో ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలి**

**రాష్ట్ర ప్రభుత్వం నుంచి డబ్బులు విద్యాసంస్థలకు రాలేదని విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్న కళాశాల యాజమాన్యులు**

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గుంతకల్ పట్టణంలో వినూత నిరసన**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి**

**గుంతకల్లు డిసెంబర్ 28 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలని,యువగలం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలని శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని పొట్టి శ్రీరాములు సర్కిల్ నందు వినూత్నంగా బేల్దారి పని చేస్తూ, కూరగాయల అమ్ముతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి జిల్లా కోశాధికారి ఆంజనేయులు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతు న్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన ప్రభుత్వం నుంచి అందక కోర్సు పూర్తి చేసుకున్న ఉద్యోగాలకు వెళ్తున్న సర్టిఫికెట్లు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 3580 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కోర్స్ పూర్తిచేసుకున్న పై చదువులకు వెళ్లలేక ఉద్యోగాలకు వెళ్లలేక విద్యార్థులు బేల్దారి పని కూరగాయలు అమ్ముకున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందని వినూత్నంగా నిరసన తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ నెలలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మా ప్రభుత్వం ఫీజు నెంబర్స్మెంటు వసతి దీవెన బకాయిలు చెల్లిస్తామని పేపర్ ప్రకటన ఇచ్చినప్పటికీ విద్యాసంస్థల యాజమాన్య లు ఆ ప్రకటనలు ఏమాత్రం లెక్కచేయకుండా ప్రభుత్వం నుంచి మాకు సిష్టమైన హామీ వస్తేనే సర్టిఫికెట్లు ఇస్తాం ఇప్పటివరకు మాకు ఏ హామీ రాలేదు కాబట్టి మీరు డబ్బులు చెల్లించి మీ సర్టిఫికెట్లు తీసుకువెళ్లడని విద్యార్థుల పైన ఒత్తిడి తీసుకువస్తున్నారు.కోర్స్ పూర్తిచేసుకుని ఉద్యోగం వచ్చినప్పటికీ సర్టిఫికెట్లు లేక చేతికి వచ్చిన ఉద్యోగం వెళ్లిపోయిందని బాధతో ఈ రాష్ట్రంలో నిరుద్యోగులు ఆత్మహత్యలు వైపు వెళ్తా ఉన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల కష్టాలు తీర్చి 3580 కోట్ల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధం గా ఉన్నత చదువులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఎన్నికలలో యువగలం పాదయాత్రలో నారా లోకేష్ మేము అధికారంలోకొస్తే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ అధికారంలోకి వచ్చి 8 నెలల గడుస్తా ఉన్నప్పటికీ విద్యా సంవత్సరం కూడా ప్రారంభమైన నేటికీ జీవో నెంబర్ 77 పైన ప్రభుత్వం ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం బాధాకరమన్నారు.జీవో నెంబర్ 77 ప్రకారం కేవలం ప్రభుత్వ విద్యాసంస్థలో చదువుకున్న విద్యార్థులకు మాత్రమే ఫీజు రియంబ ర్స్మెంట్ వర్తింపజేస్తుంది. ప్రైవేట్ విద్యాసంస్థలు పీజీ చేస్తున్న విద్యార్థులకు డబ్బులు పెట్టి చదువుకోవా ల్సిన పరిస్థితి ఏర్పడింది. అందువల్ల విద్యార్థులు చదువుకు దూరమై పనులు చేసుకుంటున్న పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడింది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి చలో సీఎం కార్యాలయం ముట్టడికి పిలుపునిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయు లు,జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వినోద్ కుమార్, వెంకట్ నాయక్, నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రోహిత్, శివమణి,నాయకులు శేక్షవలి,సమీర్,రాజేష్,లక్షన్న,రాజేష్ కుమార్,జయరాం, మధుసూదన్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తూతూ మంత్రంగా కాకుండా సమగ్రంగా విచారణ జరపి ఏవో రాంప్రసాద్ రావు పైన చర్యలు తీసుకోవాలని విచారణ అధికారికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ వినతి



గుంతకల్లు డిసెంబర్ 28 ప్రజాజ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):గుంతకల్లు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ పరిపాలన అధికారి ఏవో రాంప్రసాద్ రావు మీద తూతూ మంత్రంగా కాకుండా సమగ్రంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ ఆధ్వర్యంలో ఎవరు రాంప్రసాద్ రావు వికృత చేష్టలు,అవినీతి,అక్రమాల పైన విచారణ చేయడానికి వచ్చిన డాక్టర్ టీఎన్ దివాకర్ కి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ గుంతకల్లు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పరిపాలన అధికారిగా ఏవో గా పనిచేస్తున్న రాంప్రసాద్ రావు వికృత చేష్టలు,మహిళలను లైంగిక వేధింపులు,అవినీతికి పాల్పడిన మరియు సిబ్బందిని అసభ్య పదజాలతో దూషిస్తున్న విషయాల మీద మా పార్టీ ఆధ్వర్యంలో 26/12/2024 తేదీన హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ అజేంద్రరావు దృష్టికి, వార్తాపత్రికలలో విస్తృతంగా రావడం ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి సత్యసాయి జిల్లా మడకశిర ఏరియా హాస్పిటల్ సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ, డాక్టర్ టి ఎన్ దివాకర్ ని,మిమ్మల్ని విచారణ అధికారిగా నియమిస్తూ 28/12/2024 తేదీన విచారణ చేయడానికి వస్తున్నారని మా దృష్టికి సూపర్డెంట్ తీసుకుని రావడం జరిగినది.ప్రభుత్వం వెంటనే స్పందించినందుకు అభినందనలు,సైకో రాంప్రసాద్ రావు మీద చూతూ మంత్రంగా విచారణ చేయకుండా సమగ్రంగా విచారణ జరిపి అతని మీద చర్యలు చేపట్టినప్పుడే ప్రభుత్వం మీద,మీ విచారణ మీద నమ్మకం ఉంటుందని నిరూపించుకోవాలని తెలిపారు.ఇప్పటికే వ్యవస్థ మీద నమ్మకం సన్నగిల్లుతు న్నది వీటిని దృష్టిలో ఉంచుకొని నిక్కచ్చిగా విచారణ జరిపి ఏవో రాంప్రసాద్ రావు మీద క్రమశిక్షణ చర్యలు తీసుకుంటేనే భవిష్యత్తులో ఇటువంటి పునవృతం కాకుండా చూడాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కమిటీ సభ్యులు జిలాన్, సత్తార్,రామాంజనేయులు,ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు నారాయణ,భాష,రాందాస్, కృష్ణ,విశ్వనాథ్,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బారాలు వద్దు అంటూ కరెంట్ బిల్లులు దహనం చేసిన నేతలు.





**తక్షణమే విద్యుత్ చార్జీలు వెనక్కి తీసుకోవాలి**

**సిపిఎం నేతలు ఆధ్వర్యంలో ప్రజలు ఆందోళన.**

**పోడూరు.డిసెంబర్ 28, ప్రజాజ్యోతి న్యూస్.** పెరిగిన విద్యుత్ చార్జీలను తక్షణమే రద్దు చేయాలని సిపిఎం పోడూరు మండల కన్వీనర్ కాకర వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ప్రజలపై మోపుతున్న విద్యుత్ బారాలను వ్యతిరేకిస్తూ పోడూరు మండలం గుమ్మలూరు గ్రామం బి సి కాలనీలో సిపిఎం ఆధ్వర్యంలో శనివారం ఆందోళన చేపట్టారు. ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు బిగింపు ఆపాలని, అదాని విద్యుత్ ఒప్పందాలను ఉపసంహరిం చుకోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేసి కరెంట్ బిల్లులను దహనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా నిరసనను పట్టించుకోకుండా రాష్ట్రంలోని కూటమీ ప్రభుత్వం ముందుకెళ్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యుత్ బారాల భారం ప్రజలపై వెయ్యిబోమని చెప్పి నేడు విద్యుత్ చార్జీలు పెంచడం అన్యాయం అన్నారు. గత వైసిపి ప్రభుత్వం ప్రజలపై విపరీతమైన భారాలు వేయడం కారణంగానే ఆ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దెదించారని, టిడిపి కూటమీ ప్రభుత్వం పునరాలోచించి విద్యుత్ బారాలను రద్దు చేయకపోతే ప్రజల ఉద్యమిస్తారని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.16,000 కోట్ల భారం మోపిందని, విద్యుత్ బిల్లులు చెల్లించకుండా ప్రజలు తిరగబడాలని ఆయన పిలుపునిచ్చారు. అదానికి ఆదాయం సమకూర్చేలా స్మార్ట్ మీటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, దీన్ని ప్రజలు తిప్పి కొట్టాలని కోరారు. అదాని కంపెనీ తయారు చేసిన స్మార్ట్ మీటర్లను రూ 30 వేల చొప్పున కొనుగోలు చేశారని ఈ భారాన్ని విద్యుత్ వినియోగదారులపై మోపి 10 సంవత్సరాల లో వసూలు చేస్తారని తెలిపారు. స్మార్ట్ మీటర్లను ధ్వంసం చేయాలని ఎన్నికల ముందు చెప్పిన టిడిపి ఇప్పుడు ఆ మీటర్లు ఏర్పాటుకు పూనుకోవడం దారుణం అన్నారు. ఈకార్యక్రమంలో నేతలు పిల్లి ప్రసాద్, రాపాక వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని నిరసనలు తెలిపారు.

## 31. వ తేదీపెన్షన్ పంపిణీ పంచాయతీ సెక్రెటరీ ఈవో గోపాల్



**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** పామిడి గ్రామపంచాయతీ పరిధిలోని పింఛన్దారులకు తెలియజేయడమేమనగా 1. తారీఖు జనవరి ఫస్ట్ అయినందున వలన ఒకరోజు ముందుగా అనగా 31. వ తారీకు మంగళవారంపింఛన్ పంపిణీ అందజేయడం జరుగుతున్నది కావున పింఛన్దారులు అందరూ తమ ఇంటి వద్దనే ఉండి పింఛన్ తీసుకోవడం తెలియజేయడం అయినది ఇట్లు కార్యనిర్వాహణ అధికారి గ్రేడ్ వన్ ఈవో గోపాల్ మేజర్ గ్రామపంచాయతీ

## 140 వ జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** గుంతకల్ పట్టణం లో ఉన్న కార్యాలయంలో కార్యకర్తల సమావేశం లో 140వ జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం గుంతకల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు.%వీ%. మహేంద్ర అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి.గాలి మల్లికార్జున. జిల్లా కార్యదర్శి షేక్ అలం నవాజ్. మాట్లాడుతూ 1885లో మన భారతదేశం బ్రిటిష్ వారి పాలన ఉన్న సమయం లో జాతీయ కాంగ్రెస్ పార్టీ రూప కల్పన అప్పటి జాతీయ ఉద్యమకారుడు మరియు న్యాయవాది అయినా ఉమేష్ చంద్ర బెనర్జీ డిసెంబర్ 28- 1885లో కాంగ్రెస్ పార్టీని స్థాపించడం జరిగింది అంతేకాకుండా ఆయనను మొదటి జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అక్కడ నుండి మొదలైన భారతదేశంలో ఉద్యమాలకు ఊపిరి పోస్తూ పార్టీని బలపరుస్తూ. పండిత్ జవహర్లాల్ నెహ్రూ తండ్రి మోతిలాల్ నెహ్రూ మరియు దాదాభాయ్ నౌ రోజీ. అలాంటి అతిరథ మహా నాయకులతో కలిసి బ్రిటిష్ వారి పాలనను అంతమందించడానికి కృషి చేసిన మహనీయుల తో కాంగ్రెస్ పార్టీని ఆరంభించడం జరిగింది. నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ భారతదేశ ప్రజలకు అభివృద్ధి కొరకు పని చేస్తోంది అని నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో. తాయిదాస్. నరసన్న. జిలాన్. రామచంద్ర. మహిళా నాయకురాలు. సువర్ణ. కుమార్. శ్రీనివాసులు. కొమ్ము రామాంజనేయులు. ఏసన్న. తదితరులు పాల్గొన్నారు

## రిలే నిరాహార దీక్షకు మద్దతు గా వైఎస్ఆర్సిపి




**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి :** గుంతకల్ పట్టణం నందు %=మీా% ను తరలింపు విరుద్ధంగా %జీజూా% ( జాయింట్ కౌన్సిల్ ఆఫ్ యాక్షన్) కమిటీ వారు రిలే నిరాహార దీక్ష కు వైఎస్ఆర్ సీపీ నాయకులు సంఘీభావం తెలిపినారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్ రామ్ లింగప్ప, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి %చీ% గాదిలింగేశ్వర బాబు ( చిన్న బాబు), వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు %దీ% సుంకప్ప, మాట్లాడుతూ స్పీడ్ పోస్ట్ లాంటి ఐ సి హెచ్ ను గుంతకల్ నుండి అనంతపురం కు తరలింపు వ్యతిరేకిస్తూ అలాగే ఎన్నో ఏళ్ల తరబడి గుంతకల్లు ఆర్ఎంఎస్ ఉంది ఇప్పుడు లేని వాటిని గుంతకల్ ఆర్డీవో ఆఫీస్ , మిగతా డివిజనల్ సంబంధించిన ఆఫీసులో ఇక్కడ తేప్పించుకున్నాం ఏళ్ల తరబడి ఉన్న ఆర్ఎంఎస్ ను మరొకచోటికి తరలించే ప్రయత్నాలు మానుకోవాలని, అలాగే, రాజ్యసభలో, పార్లమెంట్లోని ఉభయ సభల్లో ఈ విషయాన్ని మాట్లాడే విధంగా చూడాలని మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తెలుపుతాము ,ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్ చాంద్, వార్డ్ ఇంచార్జ్ వీరేష్ , మార్కెట్ వెంకటేష్, మైనార్టీ నాయకులు నూరు, హాజీ , షాబుద్దీన్, బూత్ కన్వీనర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 28 మంది ఎంపిక



**గుంతకల్లు డిసెంబర్ 28 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్,జిల్లా ఎంప్లాయి మెంట్ మరియు సిడాప్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని న్యాక్ ట్రైనింగ్ సెంటర్ లో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా జాబ్ మేళా నిర్వహించటం జరిగింది.ఈ జాబ్ మేళాకి 03 కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు.ఈ జాబ్ మేళాకు సుమారు 59 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా అందులో 28 మంది వివిధ కంపనీలకు ఎంపిక కావడం జరిగింది.ఈ యొక్క జాబ్ మేళ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారి ప్రతాప్ రెడ్డి,సీడాప్ జేడీఎం సూర్యనారాయణ,న్యాక్ సిబ్బంది రమేష్,మల్లేష్, మరియు నైపుణ్యాభివృద్ధి సిబ్బంది పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు ప్రేమ,దయ, త్యాగ గుణాలు ప్రజలందరి జీవితాలకు మార్గదర్శకం.

ఏసుక్రీస్తు జననం ప్రపంచానికి ఒక వెలుగు.

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు.

ఘనంగా ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు.



**పాలకొల్లు డిసెంబర్ 28 ప్రజాజ్యోతి న్యూస్ :** ఏసుక్రీస్తు ప్రేమ,దయ,త్యాగ గుణాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో శుక్రవారం రాత్రి ఆయన నివాసం వద్ద ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జరిగే క్రిస్మస్ వేడుకలను క్రిస్మస్ కేకును కట్ చేసి మంత్రి రామానాయుడు ఘనంగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా నియోజక వర్గంలోని పాస్టర్లను సత్కరించి నూతన వస్త్రాలను బహుకరించారు. 60 మంది కళాకారులు, 20 మంది టెక్నీషియన్స్ తో భారీ సెట్టింగ్స్ వినూత్నమైన లైటింగు ఎఫెక్ట్స్ తో క్రైస్తవ నాటకాలు ప్రదర్శనలుతో,జబర్దస్త్ ఫ్రేమ్ రాజమౌళి అందర్నీ అలరించారు. క్రైస్తవ గీతాలను డేవిడ్ జోయల్ నేతల,బిలక్ దెబ్రిమ్మలు ఆలపించారు. పాస్టర్లు సందేశాలు, పాటలు విని క్రైస్తవ సోదర,సోదరీ మణులు,ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు జిల్లా క్రిస్టియన్,ముస్లిం మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు ప్రతి జిల్లాలో ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. నీ మంచిని, ప్రేమని మాటల్లో కాదు నీవు చేసే పనులను కూడా చూపించు అప్పుడే నువ్వు నిజంగా క్రీస్తు మార్గాన్ని అనుసరిస్తున్నట్లు అని పవిత్రమైన బైబిల్ గ్రంథంలో మంచి వాక్యాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఏసుక్రీస్తు చూపిన త్యాగం గుణాలు, అనురాగాలు, ప్రజల మనుగడ, జీవన శైలిని, శాంతి సమాజంగా మార్చేశాయని మంత్రి తెలిపారు. క్రీస్తు మార్గం అనుసరణీయం,ఆచరణీయం అన్నారు. ప్రజల కొరకు ఏసుప్రభువు ప్రాణత్యాగం చేశారని, ప్రపంచ దేశాలన్నీ ఆయనను అనుకరించి ఆరాధించి ప్రేమిస్తున్నాయని అన్నారు. ఏసు ప్రభువును స్ఫూర్తిగా తీసుకుని సమాజం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. క్రీస్తు మార్గంలో క్రైస్తవ సంస్థలు, వివిధ మిషనరీ సంస్థలు ఉచితంగా విద్యా, వైద్యం, సామాజిక సేవలు అందిస్తున్నాయని అలాంటి కార్యక్రమములు శుభ పరిణామం అన్నారు. కుల,మతం, వర్గం, పార్టీలు భేదాలు లేకుండా ఏసుక్రీస్తు చర్చలకు, ప్రార్ధనలకు పాల్గొనడం సంతోషదాయకం అన్నారు. క్రిస్మస్ వేడుకలను ప్రపంచమంతా జరుపు కుంటాయని, ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించటం ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న చరిత్రాత్మక సంఘటన అని రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు అంగర రామ్మోహన్,ఆర్డీవో దాసిరాజు, డిఎస్పీ డా.శ్రీ వేద, పురపాలక సంఘం కమీషనరు బి.విజయ సారథి,తహాశీల్దారు వై.దుర్గా కషోర్, వివిధ శాఖల అధికారులు,గండేటి వెంకటేశ్వర రావు, ఉన్నమట్ల కబర్తి,కోడి విజయ భాస్కర్, బోనం చినబాబు, కర్నేని రోజారమణి, దీప్తి అప్పారావు, పాముల రజినీ కుమార్, మెడిశెట్టి కేశవ, పీతల శ్రీనివాసు, కడలి గోపాల రావు, దాసరి రత్నం రాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్, పెచ్చెట్టి పెద్దిరాజు, మాత రత్నం రాజు,పట్టణ, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, పాస్టర్లు, వేలాదిగా క్రైస్తవ సోదర, సోదరీమణులు, పట్టణ,పలు గ్రామాల ప్రజలు, టిడిపి,బిజెపి,జనసేన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఏవో రాంప్రసాద్ ను సస్పెండ్ చేయాలి





**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** దళిత కాంట్రాక్టర్ కార్మికులను అవమానం పరిచిన. ఏరియా హాస్పిటల్ %ూశీ%. రాంప్రసాద్ రావును సస్పెండ్ చేయాలినీ ఈరోజు ఏవో పై విచారణ అధికారులు ఏరియా హాస్పిటల్ కు రావడం జరిగింది. గుంతకల్ పట్టణంలో ఆస్పత్రిలో పరిశుద్ధ. సెక్యూరిటీ. కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న దళిత మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడుతూ వారిని అందరి ముందు ఏక వచనంతో సంబోధిస్తూ. కార్మికులను. పిలుచుకొని. వారిని నోటికి వచ్చినట్లు అసభ్య పదజాలతో దూషిస్తున్నాడు. ఈనెల మీకు చివరి నెల డిసెంబర్ తో కాంటాక్ట్ ముగుస్తుంది. నేను చెప్పినట్లు వినకపోతే విధుల నుండి తొలగించి మీ స్థానంలో కొత్త వారిని నియమిస్తానని వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ. బెదిరిస్తున్నాడు పరిశుద్ధ కార్మికులు కాకుండా ఇదే ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న మహిళ డాక్టర్లు పట్ల కూడా అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని గతంలో కొంతమంది డాక్టర్లు. %ణజూ=%. కు ఫిర్యాదు చేసిన. ఇతనిపై ఎలాంటి విచారణ గాని చర్యలు తీసుక పోవడం వలన ఇతని ఆగడాలు మితిమీరి పోయినాయి. (ఈయన అహంకారం మాటలు ఎలా ఉన్నాయంటే ).పరిపాలన అధికారులైన నేను కనబడితే దళిత పారిశుద్ద కార్మికులైన మీరు నాకు వంగి నమస్కారాలు చేయాలని లేకపోతే మిమ్ములను ఎవరు కాపాడలేరని వారిని బెదిరిస్తున్నాడు. కావున విచారణ అధికారులు.. ఏవో. రాంప్రసాద్ ను. విచారణ చేసి వారిపై చర్యలు తీసుకొని విదల నుంచి తొలగించాలని. దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేస్తూ రోడ్డుపై నిరసన తెలియజేసి విచారణ అధికారులకు ఫిర్యాదు చేయడమైనది. ఈ కార్యక్రమంలో. దళిత సంఘాల నాయకులు. జింకల జగన్నాథ్. %వీ%. మహేంద్ర. %%. భీమ లింగ. %వీ%. రామాంజనేయులు. కోరి చంద్రశేఖర్. చికెన్ జగన్. నరసన్న . రామచంద్ర .మస్తాన్.సంపత్ కుమార్.కిష్టప్ప.%%. ఎర్రి స్వామి. శ్రీనివాసులు. కొమ్ము రామాంజనేయులు. ఏసన్న. రవి.రాజేష్. అనేకమంది దళితులు పాల్గొన్నారు

## అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఈనెల 30న వామపక్షాలు నిరసన



**గుంతకల్లు డిసెంబర్ 28 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఈనెల 30న వామపక్షాల నిరసన కార్యక్రమం జయప్రదం కొరకై సిపిఎం, సిపిఐ, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ.. పార్టీల సమావేశం సిపిఎం పార్టీ ఆఫీసు నందు పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. శ్రీనివాసులు, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పట్టణ కార్యదర్శి రాందాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురించి రాజ్యసభలో అవమానకర మైన,అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేసి, బేశరత్తుగా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 30వ తేదీన దేశవ్యాప్తగా వామపక్షల నిరసనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి,అందులో భాగంగా ఈ నెల 30వ తేదీన గుంతకల్ పట్టణమునందు మెయిన్ రోడ్డు గాంధీ విగ్రహం దగ్గర నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేయడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని గుంతకల్లు వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సాకె నాగరాజు,కసాపురం రమేష్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రాము,సహాయ కార్యదర్శి గౌస్,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మహబూబ్ బాషా,సంచార జాతుల రాష్ట్ర కార్యదర్శి వై శ్రీనివాసులు,షాషు,వెంకి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పైన అనుచితంగా వ్యవహరిస్తున్న ఏవో రాంప్రసాద్ పైన చర్యలు తీసుకోవాలని ఆనంద్ వినతి



**గుంతకల్లు డిసెంబర్ 28 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు,సెక్యూరిటీ సిబ్బంది,నర్సులపైన మరియు ఇతర సిబ్బంది పైన అనుచితంగా,అసభ్యంగా వ్యాఖ్యలతో దూషిస్తున్న ఏవో రాంప్రసాద్ రావు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రాంప్రసాద్ అవినీతి అసభ్య ప్రవర్తన పై విచారణ చేయడానికి వచ్చిన సత్యసాయి జిల్లా మడకశిర ఏరియా హాస్పిటల్ సివిల్ సర్జన్నర్ ఆర్ ఎం ఓ డాక్టర్ టిఎస్ దివాకర్ ని ఎమ్మార్పీఎస్ గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షులు ఎల్లిపోగుల ఆనంద్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కలిసి టీఎస్ దివాకర్ కి వినతి పత్రం ఇచ్చి ఏవో రాంప్రసాద్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వై.ఆనంద్ బాబు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యాభ్యాసానికి ప్రాధాన్యత ఇవ్వాలి : మంత్రి నిమ్మల రామానాయుడు.



**పాలకొల్లు డిసెంబర్ 28 ప్రజాజ్యోతి న్యూస్ :** శనివారం పాలకొల్లు మంటెస్సోరి జూనియర్ కళాశాలలో రేపు టెన్త్ క్లాస్ విద్యార్థులకు నిర్వహించ బోయే మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ కు సంభందించిన క్వశ్చన్ పేపర్ ను విద్యార్థులకు ఉచితంగా అందజేసి,మోడల్ పేపర్ బుకలేట్ ను అవిష్కరించిన సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికా బద్దంగా చదివి లక్ష్య సాధన కోసం ప్రయత్నం చేయాలని సూచించారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచిత విద్య, స్కాలర్షిప్స్ అందించెందుకు పాలకొల్లు మంటెస్సోరి జూనియర్ కళాశాల ముందుకు రావడం అభినందనీయం అని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. కాలేజీ కరెస్పాండంటు కె.వి.కృష్ణ వర్మ మాట్లాడుతూ రామానాయుడు సేవలు అత్యంత ప్రశంసనీయమని విద్యార్థులు వారిని ఆదర్శం గా తీసుకోవాలి అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.పి.ఎస్.ప్రకాష్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పెద్ద ఎత్తున స్వాగతం పలికి సత్కరించారు.

## అటవీ హక్కుల చట్టం పై అవగాహన



**మెలియాపుట్టి ప్రజా జ్యోతి డిసెంబర్ 28:** అడవులు దేశానికి మరియు ప్రజా ప్రయోజనాలకు ప్రధానమైన అంశాలని చెప్పడంలో సందేహం లేదు అని కొత్తూరు వెలుగు అసోసియేషన్ సభ్యులు జగన్ అన్నారు. శనివారం గొట్టిపల్లి పంచాయతీ పరిధిలోని పలు గ్రామాలు చెందిన గిరిజనులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి అటవీ హక్కులపై అవగాహన కల్పించారు. జగన్ మాట్లాడుతూ అడవులు, అటవీ ఉత్పత్తుల రవాణా , కలప మరియు ఇతర అటవీ ఉత్పత్తులపై విధించదగిన సుంకం కోసం చట్టాన్ని ఏకీకృతం చేయడం కోసం భారత అటవీ చట్టం, 1878ని రద్దు చేసిన తర్వాత భారతీయ అటవీ చట్టం, 1927 రూపొందించబడింది. ఈ చట్టం కేంద్ర చట్టంలోని ముఖ్యమైన భాగం మరియు వివిధ రాష్ట్ర చట్టాలు వారి స్థానిక అవసరాలకు అనుగుణంగా సవరణలు చేశాయి అని అన్నారు. కొన్ని రాష్ట్రాలు తమ స్వంత పూర్తి స్థాయి అటవీ చట్టాలను రూపొందించాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గిరిజనులు సభ్యులు పాల్గొన్నారు.

## రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను 45రోజుల్లో పరిష్కరిస్తాం .తహసీల్దార్, ఎస్ ఎం ఫాజిల్.



**పోడూరు, డిసెంబర్ 28,ప్రజాజ్యోతి న్యూస్.** రైతుల సమస్యలను 45 రోజుల్లో పరిష్కరించుటకే గ్రామసభలు నిర్వహిస్తున్నామని తాహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరుమండలం వేడంగి గ్రామ పంచాయతీ వద్ద శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సదస్సులో స్థానిక తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులతో రైతుల భూములకు సంబంధించిన సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయని తెలిపారు. సమస్యలపై అర్జీలు అందించిన రైతులకు 45 రోజుల్లోగా సమస్య పరిష్కారం చేయబడుతుందన్నారు .సదస్సులో రైతుల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం 4 దరఖాస్తులు అందినట్లు తాసిల్దార్ తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్,ఎంపీటీసీలు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కందుల రాంబాబు , వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, ఎండోమెంట్ డిపార్ట్మెంట్ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏవో రాంప్రసాద్ విధుల నుంచి తొలగించాలి...... ఎమ్మార్పీఎస్ డిమాండ్.



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** గుంతకల్ ఏరియా హాస్పిటల్ నందు ఏవోగా విధులు నిర్వర్తిస్తున్న రాంప్రసాద్ రావు పైన అవినీతి అవకతవకల పైన క్రింది స్థాయి సిబ్బంది వేధింపుల పైన కుల వివక్షతతో వ్యవహరిస్తున్న తీరుపై అనంతపురం నుంచి వచ్చిన ఎంక్వయిరీ ఆఫీసర్ కి ఎమ్మార్పీఎస్ దండోరా ఆధ్వర్యంలో ఏవో రాంప్రసాద్ రావు పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని క్రింది స్థాయి ఉద్యోగులను బెదిరిస్తూ వేధింపులకు గురిచేసిన ఏవో రాంప్రసాద రావు పై చట్టపరమైన చర్యలు తీసుకొని శాఖపరమైన చర్యలు తీసుకొని వెంటనే సస్పెండ్ చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అతని పై విచారణకు వచ్చిన ఎంక్వైరీ ఆఫీసర్ వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా ఎంక్వయిరీ ఆఫీసర్ ని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ పేద, మధ్యతరగతి రోగులకు ఎలాంటి అసౌకర్యము కలగకుండా సిబ్బందిని వేధించకుండా , పై అధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడమైనది.. ఈ కార్యక్రమంలో. కేఎల్ స్వామిదాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, మండల నాయకులు సుంకన్న మాదిగ, జయరాం మాదిగ, రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా క్రీస్తు జన్మదిన వేడుక మహోత్సవం.





క్రీస్తు పుట్టికతోనే క్యాలెండర్ ఏర్పడింది.
క్రిస్మస్ సందేశం అందజేసిన బిషఫ్ సిహెచ్ విజయబాబు.

**పోడూరు,డిసెంబర్28,ప్రజాజ్యోతి న్యూస్.** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కవిటం ఫీల ధెలిఫియా బైబిల్ ఇన్స్టిట్యూట్ చర్చి నందు క్రీస్తు జన్మదిన వేడుక మహోత్సవము శనివారం ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిషప్.సి.హెచ్. విజయబాబు అధ్యక్షతన రెవ.డా. టి.ఎస్.ఆర్. ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దైవజనులమైన మనకు క్రీస్తే మాదిరి మనము దైవ ప్రత్యక్షతను కలిగి సంఘము క్షేమాభివృద్ధి కొరకును ప్రభుత్వములు చేయు అధికారుల కొరకును ప్రార్థించినట్లుగా భారమును కలిగి ఉన్నామని సిద్ధపడి సిద్ధ పరచాలన్నారు. దైవజనులందరికిని బహుమతులు ఇచ్చినారు ప్రసాద్ రెడ్డి అసోసియేషన్ శాశ్వత గౌరవ అధ్యక్షులుగా నియమితులైనారన్నారు. ఆచంట నియోజకవర్గం క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు నక్కా వినోద్ శర్మ మాట్లాడుతూ చాలామంది క్రీస్తు పుట్టలేదని వాదిస్తున్న హేతువాదులకు సూటి ప్రశ్న అని బైబిల్ గ్రంధంలో గ్రీకు వైద్యుడు లూకా క్రీస్తు పుట్టుకను గూర్చి అనేక విషయాలు తన గ్రంథములో రాస్తూ క్రీస్తు వారికి బర్త్ సర్టిఫికెట్ ఇచ్చేనని క్రీస్తు నడిచిన ప్రాంతాలు కళ్ళముందు కనిపిస్తున్నాయని క్రీస్తు పుట్టుకతో క్యాలెండర్ వెలువడిందని ఇంతకంటే గొప్ప రుజువులు ఏం కావాలని విపులంగా వివరించారు. ఆచంట నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు పితాని సత్యనారాయణ ఆయన మంత్రిగా ఉన్నప్పుడు ఆచంట,పెనుగొండ పెనుమంట్ర, పోడూరు మండలములలో పాస్టర్స్ అసోసియేషన్ భవనముల కొరకు స్థలములను కేటాయించారని ఆ స్థలముల యందు భవనములు నిర్మించి ఆలోచన కలిగి ఉన్నారని నా వంతు కృషి చేయుదునని హామీ ఇచ్చారు.అసోసియేషన్ అధ్యక్షులు. పినాగభూషణం, గౌరవఅధ్యక్షులు. పి రాజేంద్రప్రసాద్, కోశాధికారి. సిహెచ్ మోసే, యు. పాల్, జి.ఏసు రాజు . ఎం.వరప్రసాద్, పి.లాజరు, పి గాడ్స్ విల్ తదితరులు పాల్గొని క్రిస్మస్ సందేశం అందించారు .

## జిల్లాలో పారామిలిటరీ శిక్షణా కేంద్రాలు ఏర్పాటుకు కృషి



**మెలియాపుట్టి ప్రజా జ్యోతి న్యూస్ :** పారామిలిటరీ సిఏపిఎఫ్ బలగాలైన బిఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్, సిఆర్పిఎఫ్, ఐటిబిపి, ఎస్ ఎస్ బి, ఏ ఆర్ జిల్లా సైనిక సోదరులందరూ శనివారం కేంద్ర పౌరవిమానయాన శాఖామాత్యులు, శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన నాయుడు కలిసి జిల్లాలో పారామిలిటరీ బలగాల ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు అయ్యేందుకు కృషి చెయ్యాలని వినతిపత్రం అందజేశారు. చాపర గ్రామ వాసి జిల్లా పారామిలిటరీ కుటుంబ సభ్యురాలైన పెద్దింటి నీలావతి (%వూదీ% సైనికులు, అట్ల సుమన్ సతీమణి) పారామిలిటరీ కుటుంబాల సమస్యలు తెలియజేస్తూ దశాబ్దాల సైనిక చరిత్ర ఉన్న శ్రీకాకుళం జిల్లాలోబీ ఇప్పటివరకూ ఒక్క పారామిలిటరీ కార్యాలయం అయినా ప్రారంభం కాలేదని, వాటిని స్థాపించటం ద్వారా స్థానికంగా ఉన్న వేల పారామిలిటరీ కుటుంబాలకు విద్య, వైద్యం, కేపికేబి క్యాంటీన్ సదుపాయలే కాకుండా ఎస్ ఎఫ్ ఏ (సెపరేటెడ్ ఫ్యామిలీ అకామొడేషన్) అను క్వార్టర్స్ ను నిర్మించుట ద్వారాబీ సైనికులు సరిహద్దుల్లో ఉన్నప్పటికీ వారి కుటుంబాలు స్థానికంగా నివాసం ఉండవచ్చునని తెలియజేశారు.

# ఉత్కళ నుండి పరిసర ప్రాంతాల మీదుగా
# కడలి అంచులు దాటి కదిలిన తెలుగు ..





**పాతపట్నం డిసెంబర్28, ప్రజా జ్యోతి న్యూస్..** కడలి అంచులు దాటి కదిలింది తెలుగు ఎదలలోతుల మీటి ఎగిసింది తెలుగు,సినారే అక్షర సాక్షాత్కారానికి సాక్షిగా నిలిచింది.ఆనాడు .. ఇప్పటికీ ఎదల లోతులు మీటి ఉత్కళ.తెలుగు సాహితీ.వేదికగా ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయము . లో.%శ్రీ%లైవ్.ద్వారా22 దేశాలు పాల్గొన్న పరాగ్వే ఇంటర్నేషనల్ బుక్ ఫెయిర్ 2024 ప్రారంభం రోజు సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్కళ తెలుగు సాహితీ వేదిక పర్లాకిమిడి, గజపతి జిల్లా, ఒడిశా వారి ఆధ్వర్యంలో జరగడం ఎంతో ఆనందదాయకం,గర్వకారణం,కళాకారుల అత్యద్భుత ప్రదర్శనలు, నేటి యువతీ యువకుల, సంగీత, సాహిత్య, ముత్యాల సంస్కృతిక కార్యక్రమాలు, పుస్తకావిష్కరణలు, ఆత్మీయ స్పందనలతో ప్రేక్షకుల కరతాళ ధ్వనులతో ఎంతో అత్యద్భుతంగా జరిగింది.ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ బుక్ కాన్ఫిడరేషన్ ప్రెసిడెంట్ సీజర్ కి, ఇండియన్ కల్చరల్ అంబాసిడర్ ప్రభాశాస్త్రి కి, ఇటువంటి అద్భుతమైన కార్యక్రమాలను ఎంతో సమర్థవంతంగా, నేహా మేడమ్ నిర్వహించారు నిన్న 07:30 గంటల నుంచి 9:30 గంటల వరకు కార్యక్రమాన్ని నిర్వహించారు..ఉత్కళ తెలుగు సాహితీ వేదిక ద్వారా డిసెంబర్.12వ తేదీ సాయంత్రం నాడు సౌత్ అమెరికా ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఇండియాలో ఒడిస్సా రాష్ట్రంలో గజపతి జిల్లా పర్లాకిమిడి. లైవ్ కార్యక్రమంలో పాల్గొనుటకు అవకాశం ఇచ్చింది. పర్లాకిమిడిలో శ్రీ నటరాజ్ నృత్య కళ క్షేత్రం నిర్వాహకులు వి.హిమగిరి నాట్యాచార్యులు ద్వారా టి.శ్వేత, పి.లక్ష్మి ప్రసన్న , బి.కాన్సిక, ఎం నీహారిక,ఎస్.ఉదితారెడ్డి,దశావతారముల భరతనాట్యం అద్భుతం గా ప్రదర్శించారు.ఎస్..లత, కే ప్రశాంతి, వి.లావణ్య,వి.నందిని, పి.రోజా, కే.శ్రీదేవి, జి.చందన ఒడిస్సీ పాటకి కోలాటం చేశారు.అన్నిదేశాలవారు.లైవ్లో చూసి వీరిని అభినందించారు.మహేంద్ర డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్, ప్రసన్న వెంకటేశ్వర స్వామి.దేవాలయ ప్రధాన అర్చకులు, అనుమంచుపల్లి. రాజగోపాలాచార్యులు. అన్నమయ సంకీర్తన పాడి అందరిని మైమరపించారు. ఈకార్యక్రమాన్ని చూసి.అన్ని దేశలనుండి అభినందనలు లభించాయి, వీరందరికీ సౌత్ అమెరికా నుండి ఆన్లైన్లో సర్టిఫికెట్ లను పంపించారు,అంతర్జాలం ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించిన.ఉత్కళ తెలుగు. సాహితివేధిక అధ్యక్షురాలు డా.పాండ్రంగి శారద. పర్లఖిమిడి, గజపతి జిల్లా ఒడిశా పేరును ప్రపంచదేశాల్లో పరిచయం చేసినందకు.ఆమెను కార్యక్రమం నిర్వాహకులు అంతర్జాతీయ అంబాసిడర్ అయిన ప్రభావతి జ్యోశ్యుల.వారు పలువురు ప్రపంచదేశాల వారు ప్రశంసించారు.తనను అభినందించిన వారందరిని డా.పాండ్ర%శీ%గి శారద ధన్యవాదములు తెలియచేసారు..

## పశు వైద్య సిబ్బందిని సమీక్ష చేస్తున్న ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు.



**పాతపట్నం డిసెంబర్28, ప్రజా జ్యోతి న్యూస్..** పశుగ్రాస పెంపకంలో నిర్దేశిత లక్ష్యాలను ప్రతి ఒక్కరూ సాధించాలని పాతపట్నం ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు సిబ్బందిని ఆదేశించారు. పాతపట్నం మరియు మెలియాపుట్టి మండలాల పశువైద్యాధికారులు మరియు సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క పాడి రైతు పశు గ్రాసం పెంచుకునేలా సిబ్బంది పనిచేయాలని, పశుగ్రాసం పట్ల పాడి రైతులకు ఆసక్తి కలిగేటట్లు అవగాహన కల్పించాలన్నారు. 21 వ పశుగణ న జనవరి 20వ తారీకు లోపు పూర్తి చేయాలని కోరారు. మినీ గోకులం నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. సెక్స్ స్టార్టెడ్ సెమెన్ గూర్చి పాడి రైతుల్లో అవగాహన కలిగించాలన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా పాడి రైతులకు రుణాలు అందేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. సంచార పశు వైద్య సేవలు విస్తృతంగా పాడి రైతులకు అందేటట్లు ప్రతి ఒక్క సిబ్బంది కూడా చర్యలు తీసుకోవాలన్నారు. హెల్త్ క్యాలెండరు ప్రకారము ప్రతినెల టీ కాలు వేయాలని సూచించారు. ఈ సమీక్షలో పశువైద్యాధికారులు డాక్టర్ బి శ్రీవాణి (సీది)డాక్టర్ పి అనిల్ (కొ రస వాడ)మరియు పాతపట్నం, మెలియాపుట్టి మండలాల పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణలు పర్యావరణాన్ని విధ్వంసం కలిగించే అక్రమ నిర్మాణాలపై
# ప్రత్యేక దర్యాప్తు బృందాలతో దర్యాప్తు జరిపించి చర్యలు తీసుకోవాలి



**పాతపట్నం డిసెంబర్28, ప్రజా జ్యోతి న్యూస్..** ప్రభుత్వ ఆస్తులను,పర్యావరణాన్ని కాపాడవలసిన అధికారులు బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఆక్రమణదారులకు,పర్యావరణాన్ని విధ్వంసం కలిగించే విధంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తూ ఉన్నందున ఈ ప్రభుత్వ భూముల ఆక్రమణలు ,అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా జరుగుచున్నవి అందువలన ప్రత్యేక దర్యాప్తు బృందాలతో సమగ్ర దర్యాప్తు జరిపించి చర్యలు తీసుకోవాలని నీరబ్ కుమార్ ప్రసాద్ ఐఏఎస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కి వ్రాసిన ఫిర్యాదును స్థానిక అధికారుల నుండి జిల్లా ఉన్నతాధికారుల కు ఇదివరకే ఫిర్యాదు చేయడం జరిగింది ప్రస్తుతం సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయ అత్యున్నత అధికారులకు కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బి నారాయణమూర్తి వారి వారి కార్యాలయాలలో కలిసి ఫిర్యాదుల ద్వారా కోరారు.. పాతపట్నం విద్య, జీవనోపాధికి అనువుగా ఉన్నందున దూర ప్రాంతాల నుండి వచ్చి గృహాలు నిర్మించుకొని నివాసం ఉండాలి అని అనుకుంటున్న వారి సంఖ్య ఎక్కువగా ఉండడం వలన కొంతమంది ఆక్రమణదారులు సంబంధిత అధికారుల సహాయ సహకారాలతో పాతపట్నం ఈ మెజర్ పంచాయతీకి ఆనుకొని ఉన్న రెవెన్యూ గ్రామాల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను అడవులను చెరువులను గెడ్డలను ప్రజా రహదారులను,స్మశాన వాటికలను సైతం ఆక్రమించుకొని అమ్ముకుంటున్నారు రిజిస్ట్రేషన్ అధికారులు సర్వే నెంబర్ లు మార్చి రిజిస్ట్రేషన్ లు చేస్తున్నారు, పంచాయతీ అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ నిబంధనలకు విరుద్ధముగా పర్యావరణాన్ని విధ్వంసం కలిగించే విధముగా భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తున్నారు అదేవిధంగా నిర్మాణాలు కూడా జరుగుతున్నవి ఈ ప్రాంత అభివృద్ధికి పర్యావరణానికి అవసరమైన ఈ ప్రభుత్వ ఆస్తులను ఇదే విధముగా ఆక్రమించుకొని నిర్మాణాలు జరిపినట్లుగా అయితే ఈ ప్రాంత అభివృద్ధి ఆగిపోయి భూగర్భ జలాలు ఎండిపోయి ఈ ప్రాంతమంతా ఎడారిగా మారిపోయి ప్రజలు జీవరాసులు ఇబ్బందులు పడే ప్రమాదం ఉన్నందున తహసిల్దారు వారి కార్యాలయంలో ఉన్న రికార్డుల ఆధారముగా ఆ ఆస్తులను గుర్తించి ఆక్రమణదారులకు వారికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకొని ఈ ప్రభుత్వ ఆస్తులను పర్యావరణాన్ని కాపాడాలని సుదీర్ఘ కాలము నుండి సంబంధిత అధికారులకు జిల్లా ఉన్నత అధికారులకు అనేక విధాలుగా ఫిర్యాదులు చేయడం జరిగింది ఇది ఇదే క్రమంలో నాపై దాడి హత్య ప్రయత్నం జరిగినప్పటికీ కూడా వారు ఎవ్వరు కూడా సరైన విధముగా చర్యలు తీసుకోలేదు అందు వలన సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు ఇదే సచివాలయ అత్యున్నత అధికారులకు కూడా అనేకసార్లు ఫిర్యాదుల ద్వారా కోరడం జరిగింది అందుకు వారు ఈ వ్యవహారంపై దర్యాప్తు జరిపించి చర్యలు తీసుకోవాలని అనేకసార్లు ఆదేశాలు జారీ చేసినప్పటికీ కూడా ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన అధికారులు ఆ ఆస్తులను కాపాడే విధంగా కాకుండా బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఆక్రమణదారులకు సహకరించే విధంగా తప్పుడు నివేదికలు తయారు చేసి పై అధికారులకు పంపించడం తప్ప ఇంత వరకు సరైన విధముగా చర్యలు తీసుకో నందున ఈ ఆస్తుల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా జరుగుతున్నవి అందువలన అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న ఈ అధికారులతో దర్యాప్తు జరిపించి చర్యలు తీసుకున్నట్లుగా అయితే ఆక్రమణలకు గురైన ఈ ప్రభుత్వ ఆస్తులను,విధ్వంసానికి గురి అవుతున్న పర్యావరణాన్ని కాపాడడం సాధ్యం కానందున ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందాలతో సమగ్ర దర్యాప్తు జరిపించి ఈ ప్రభుత్వాస్తులను మరియు పర్యావరణాన్ని కాపాడాలని కోరడం జరిగింది అని అందుకు వారు ఈ ప్రభుత్వ ఆస్తు లు ఆక్రమణల గురికాకుండా మరియు పర్యావరణము విధ్వంసం కాకుండా కాపాడవలసిన పూర్తి బాధ్యత అధికారాలు జిల్లా ఉన్నతాధికారులకు ఉన్నవి అని ఒకవేళ ఆక్రమణకు గురైనట్లుగా ఫిర్యాదు అందిన ఆరు నెలల వ్యవధిలోనే ఆక్రమణల ను తొలగించి ఆ ఆస్తులను స్వాధీనపరచుకోవాలని సుప్రీంకోర్టు యొక్క ఆదేశా లు ఉన్నప్పటికీ కూడా మీరు సామాజిక బాధ్యతతో ఇన్ని సంవత్సరాలనుండి ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ కూడా అధికారులు చర్యలు తీసుకోకపోవడం సరైనది కాదని తప్పకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేయడం జరుగుతుంది అని వారు హామీ ఇచ్చారు అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బి.నారాయణమూర్తి అన్నారు..

## తెంబూరులో ప్రతీ సోమవారం సంత ప్రారంభం..





**పాతపట్నం డిసెంబర్28, ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం మండలం తెంబూరు గ్రామంలో గతంలో ప్రతి సోమవారం సంత జరిగేది. కరోనా సమయంలో అధికారుల ఆదేశాల మేరకు సంతను నిలిపివేయడం జరిగింది. మరలా తెంబూరు గ్రామ పెద్దలు జిల్లాకలెక్టర్ కు, సబ్ కలెక్టర్, ఎమ్మార్వో, ఎంపీడీవో లకు వెళ్లి అడగగా మరల సంతను నిర్వహించడానికి అనుమతులు ఇచ్చారని, రేపు అనగా సోమవారం నుంచి ప్రతి సోమవారం తెంబూరు మార్కెట్లో సంతను నిర్వహిస్తున్నామని, మండలం ప్రజలు, తెంబూరు గ్రామ పరిసర ప్రజలు, వ్యాపారులు, గమనించి సద్వినియోగం చేసుకుంటారని గ్రామ సర్పంచ్ బెనియా వెంకటరమణ శనివారం తెలిపారు.

# సాదా సీదాగా మండల సర్వ సభ సమావేశం





**సర్వ సభ్య సమావేశం లో కనీసం - బ్లాండర్ కూడా నియమించని అధికారులు**

**( ప్రజాజ్యోతి న్యూస్ రిపోర్టర్) జీలుగుమిల్లి డిసెంబర్ 28** జీలుగుమిల్లి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శనివారం ఎంపీడీవో కే. విజయలక్ష్మి అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ కోర్స. పోచమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ఉన్న ప్రజా ప్రతినిధులు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే అధికారులతో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆమె అన్నారు ఈ సమావేశానికి పూర్తిస్థాయి ప్రజాప్రతినిధులు హాజరు కాకపోవడం కోసమెరుపు వచ్చిన అధికారులు పూర్తిస్థాయి సమాచారం వారి వద్ద లేకపోవడం వల్ల నామ మాత్రంగా వారికి తెలిసిన సమాచారాన్ని సమావేశంలో తెలియపరిచారు. ప్రతిసారి కూడా అధికారులు పూర్తిస్థాయి సమావేశంలో ఉండకుండా మధ్యలోనే వెళ్ళిపోతున్నారు. వారినీ ఎన్నిసార్లు హెచ్చరించిన అధికారులు మాటలను పెడచెవున పెడుతున్నారు మండలంలో విద్యుత్ శాఖ వల్ల సమస్యలు ఉన్న ఆ శాఖ నుండి జేఈ లక్ష్మణ్ నామ మాత్రము సమాచారాన్ని సమావేశంలో తెలిపారు. హౌసింగ్ ఏఈ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల నిర్మాణాన్ని పి ఎం ఈ వై నాలుగు లక్షల రూపాయల నిధుల నుండి ఇల్లు నిర్మాణం పనులను చేపట్టాలని గత సంవత్సరం క్రితం కొండ రెడ్డి గిరిజనులకు 15 ఇల్లులు శాంక్షన్ చేసిన కానీ గుప్పేదారులతో హౌసింగ్ అధికారులు కుమ్మక్కై పనులను వేగవంతం చేయకుండా నామమాత్రంగా పనులను కాలం వెళ్ళదీస్తూ చేస్తున్నారే తప్ప పూర్తిస్థాయిలో ఇల్లు నిర్మాణం కూడా పూర్తి చెయ్యకపోవడం వల్ల గిరి పుత్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యాశాఖ ద్వారా మండలంలో 53 ప్రభుత్వ పాఠశాలలో 11 జిల్లా పరిషత్ హై స్కూల్ లలో డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రాలను ప్రభుత్వం పాఠశాలలో నెలకొల్పే టందుకు ప్రభుత్వం సన్నాహాలు చేసిందని అన్నారు. జూనియర్ కళాశాలలో మేనేజ్మెంట్ విద్యార్థులకు ఆహారాన్ని అందించే విధంగా కూడా హాస్టల్ సదుపాయాన్ని విద్యార్థులకు కల్పించారు. 9 మంది ఎంపీటీసీలు కాను కేవలం ముగ్గురు ఎంపీటీసీ సభ్యులే కారం కింద ఏర్పడి సమావేశాన్ని నడిపించారు ఇలా ఉంటే ప్రజా ప్రతినిధులు ప్రజలకు ఏ విధంగా న్యాయం చేస్తారనే విధంగా పలువురు ప్రజాసంఘాల నాయకులు అధికారులను నిలదీస్తున్నారు. ఈ కార్యక్రమంలో పి. అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ యాదవ్, రాచన్నగూడెం ఎంపీటీసీ పూసం ఉదయ్ కుమార్, ఏఓ మంగతాయారు, ఎం ఈ ఓ కే.శ్రీనివాస్, ఐ టి డి ఏ ఏ.ఈ.రహీం,పి ఆర్ ఏ ఈ రామానిజం, వెటర్నరీ డాక్టర్ జై.లక్ష్మీ ప్రసన్న, హార్టికల్చర్ నవీన మధుమాల,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శోకసంద్రంలో ఎఎస్ఐ తోటి ఉద్యోగస్తులు

**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** దాసరి కొండయ్య మృతి పట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ సంతాపం తెలియజేశారు బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న దాసరి కొండయ్య 61 సం లు డిసెంబర్ 25న ప్రమాదవశాత్తు మృతి చెందారు శనివారం చీరాల పట్టణం ఆనందపేటలోని కొండయ్య స్వగృహం నందు పార్థివ దేహాన్ని వుంచారు చీరాల 2 వ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగభూషణం బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అహ్మద్ జానీ వెల్ఫేర్ ఆర్ ఐ శ్రీనివాసరెడ్డి ఇతర పోలీసు అధికారులు సహ ఉద్యోగులు పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు దాసరి కొండయ్య 1982 సంవత్సరంలో కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించి ఏఎస్ఐగా పదోన్నతి పొంది ప్రస్తుతం బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ అకాల మృతి చెందారు వారి మృతిపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ సంతాపం తెలియజేశారు ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని శాఖాపరంగా కుటుంబానికి రావాల్సిన అన్ని రకాల పరిహారాలు మరియు రాయితీలు సకాలంలో అందించడానికి కృషి చేస్తామని తెలిపారు తీవ్ర శోకసంద్రంలో వున్న దాసరి కొండయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి దగ్గరుండి పోలీస్ శాఖ అధికార లాంఛనాలతో పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు ఎస్పీ ఆదేశాల మేరకు మట్టి ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు రూ 25,000 నగదును వెల్ఫేర్ ఆర్ ఐ శ్రీనివాసరెడ్డి అందజేశారు అనంతరం చీరాల పట్టణంలోని శృంగార పేట సమీపంలో గల స్మశాన వాటికలో పోలీస్ శాఖ అధికార లాంఛనాలతో ఏఎస్ఐ దాసరి కొండయ్య పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు



## గ్రామపంచాయతీల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర పోషించాలి

**బాపట్ల జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్** గ్రామపంచాయతీలలో ప్రజల మౌలిక వసతుల అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల అమలు పరచడంలో పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషించాలని బాపట్ల జిల్లా పంచాయతీ అధికారి కేఎల్ ప్రభాకర్ రావు తెలిపారు శనివారం బాపట్ల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జిల్లాలోని 25 మండలాల పంచాయతీ కార్యదర్శులు ఇఓపిఆర్ ఆర్డీలు తో డిపిఓ సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డిపిఓ ప్రభాకరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖలో అనేక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు అందులో భాగంగా స్వర్ణ గ్రామ పంచాయితీ ద్వారా ఇంటి పన్నులు నీటి పన్నులు జాబితా ఆన్లైన్ లో జతపరచడం చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలను మెరుగుపరచడం పారిశుధ్య కార్యక్రమాలకి పెద్దపీట వేయడం స్వమిత్వ ద్వారా భూముల రీ సర్వే పల్లె పండుగ విజి బుల్ వర్క్స్ పేరిట రానున్న సంక్రాంతి పండుగ లోపు రోడ్లు భవనాలు లాంటి వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేసే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందని ఈ కార్యక్రమాలు అన్నింటిలో ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పంచాయతీ కార్యదర్శులు పని చేయాలని ఎంపీడీవో ప్రభాకర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో చీరాల బాపట్ల రేపల్లె డిఎల్పిఓలు శివన్నారాయణ పులి శరత్ బాబు నరసింహారావు పాల్గొన్నారు



# పలు కుటుంబాలను పరామర్శించిన ముదునూరి

**ప్రత్తిపాడు ప్రజాజ్యోతి రిపోర్టర్ శ్రీను** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత,నియోజకవర్గ వైసీపీ నాయకులు ముదునూరి మురళీ కృష్ణంరాజు పలువురిని పరామర్శించారు.ప్రత్తిపాడు మండలం వాకపల్లి రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్లో వాకపల్లి గ్రామానికి చెందిన మురుకుర్తి రాణిని పరామర్శించి,మెరుగైన వైద్యం అందించాలని వైద్యులని కోరారు.అదే గ్రామానికి చెందిన మురుకుర్తి అప్పన్న రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులని పరామర్శించి ముదునూరి ఓదార్చారు. ధర్మవరం గ్రామంలో చర్చి నడుపుతున్న కత్తిపూడి గ్రామానికి చెందిన బంగార్రాజు పాస్టర్ ని కాకినాడ సిద్ధార్థ హాస్పిటల్లో పలకరించి ఓదార్చారు.ప్రత్తిపాడు గ్రామానికి చెందిన మెడికల్ ల్యాబ్ అధినేత జంపా త్రిమూర్తులు తండ్రి జంపా వెంకటేశ్వరావు ఇటీవల స్వర్గస్తులవ్వడంతో వారి కుటుంబ సభ్యులను కూడా ముదునూరి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బర్ల గోవింద్,మాజీ ఉప సర్పంచ్ అవ్వ ఆదినారాయణ,జువ్వల దొరబాబు,బొల్లు నాగేశ్వరరావు,మాగాపు శివ తదితరులు పాల్గొన్నారు.





## రంగా విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న వంగవీటి రాధా తదితరులు



**విజయవాడ వెస్ట్ ప్రజా జ్యోతి రిపోర్టర్ చంద్రశేఖర్** భవానిపురంలో దివంగత శాసనసభ్యులు వంగవీటి మోహనరంగారావు కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం రాత్రి విద్యాధరపురం లోని సితార సెంటర్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వంగవీటి రంగా తనయుడు, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల నాయకుడిగా వంగవీటి మోహన రంగా కలకాలం నిలిచి ఉంటారని అన్నారు. బెజవాడ ముద్దుబిడ్డ రంగా అన్నారు. తన తండ్రి మోహన రంగా జీవితం తనకు ఆదర్శమని ఆయన అన్నారు. మాజీ శాసనసభ్యులు జలీల్ ఖాన్ మాట్లాడుతూ స్వర్గీయ వంగవీటి మోహన రంగా తన జీవితాంతం వరకు పేద ప్రజల పక్షాన పోరాడారని కొనియాడారు. మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న మాట్లాడుతూ స్వర్గీయ వంగవీటి మోహన రంగా కాంస్య విగ్రహాన్ని సితార సెంటర్లో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. జనసేన నాయకులు బాడిత శంకర్ మాట్లాడుతూ స్వర్గీయ వంగవీటి మోహన రంగా పేరు రెండు రాష్ట్రాల్లోనూ చిరస్థాయిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పత్తి నాగేశ్వరరావు, చైర్మన్ మైలవరపు కృష్ణ అధ్యక్షులు మైలవరపు దుర్గారావు, కార్యదర్శి లింగం శివప్రసాద్ ప్రభృతుల నేతృత్వంలో విగ్రహావిష్కరణ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దుర్గగుడి మాజీ చైర్మన్ పైలా సోమి నాయుడు, నాయకులు కె. నాగుల్ మీరా, బొమ్మసాని సుబ్బా రావు, చెన్నుపాటి శ్రీను, బుల్లెట్ ధర్మారావు, పలువురు కార్పొరేటర్లు, వివిధ రాజకీయ పక్షాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, రంగా అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదలకు చీరల పంపిణీ జరిగింది.

## కృష్ణానదిలో చేప పిల్లలు విడుదల చేసిన ఎమ్మెల్యే



**విజయవాడ వెస్ట్ ప్రజా జ్యోతి రిపోర్టర్ చంద్రశేఖర్** యలమంచలి సుజనా చౌదరి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే మత్స్యశాఖ ఆధ్వర్యంలో భవానిపురంలోని భవాని ఘాట్ వద్ద జిల్లా కలెక్టర్ జి లక్ష్మీశ తో కలిసి కృష్ణా నదిలో చేప పిల్లలను విడుదల చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమంతో పాటు మత్స్య సంపదను పెంచడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంద ని ఇందులో భాగంగా కృష్ణానది లో 7 లక్షల 50 వేల చేప పిల్లలను విడుదల చేశామని తెలిపారు ఏడు నెలల అనంతరం మత్స్యకారులు వాటిని విక్రయించు కొని ఆర్థిక ప్రయోజనం పొందాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన క్రింద సబ్సిడీ పై అనేక పథకాలను అందజేసున్నాయని వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు

## కృషి బాబు మరణం - ఎమ్మెల్యే దిగ్భ్రాంతి



**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ హైకోర్టు న్యాయవాది కామేపల్లి కృషి బాబు శుక్రవారం మరణించారు ఆయన పార్థివ దేహానికి బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలుగుదేశం పార్టీ జెండా కప్పి పూలమాలతో ఘన నివాళు లర్పించారు అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కామేపల్లి కృషి బాబు మరణం తెలుగుదేశం పార్టీ కి వ్యక్తిగతం గా తనకి తీరని లోటు అని ఎమ్మెల్యే తెలియచేశారు తెలుగుదేశం పార్టీ ఎ కార్యక్రమానికి పిలుపు నిచ్చిన బాధ్యత తీసుకుని విజయవంతం చేయడం లో ముఖ్య పాత్ర పోషిస్తారని చెప్పారు నరసాయపాలెం గ్రామ అభివృద్ధిలో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తిగా కృషి బాబు చిరస్థాయిగా నిరుస్తారని తెలిపారు ఆయన మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని చెప్పారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని తెలిపారు వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా వుంటుంది అని భరోసా ఇచ్చారు బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు బిజెపి యార్లగడ్డ లక్ష్మీనారాయణ చారువాక తెలుగుదేశం పార్టీ నాయకులు మానం విజేత మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గుంతలు పడిన రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ శ్రీను** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శనివారం ఏలేశ్వరం మండలం రమణయ్యపేట జె అన్నవరం రహదారిని ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ నయీముల్లాతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పూర్తిగా ధ్వంసమైన ఈ రహదారి అభివృద్ధి మరియు పునర్నిర్మాణ పనులను నూతన ఏడాదిలో ప్రారంభించాలని అధికారులను కోరిన ఎమ్మెల్యే

# యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యం

విజయవాడ వెస్ట్ ప్రజా జ్యోతి రిపోర్టర్ చంద్రశేఖర్

రాబోయే కాలంలో సర్వీస్ సెక్టార్ గా అమరావతి రూపాంతరం

ఉద్యోగ అవకాశాల ద్వారా యువతకు బంగారు భవిష్యత్తు.

జాబ్ మేళా ద్వారా జిల్లాలో లక్ష మంది యువతకు ఉద్యోగ అవకాశాలు.

జనవరి 5వ తేదిన ఎంఎస్ఎంఈ పై అవగాహన సదస్సు

జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ, ఎమ్మెల్యేలు గద్దె, బొండా హాజరు





**విజయవాడ :** అభివృద్ధిలో వెనుకబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముందు చూపు కలిగిన నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండడం రాష్ట్ర ప్రజల అదృష్టం.రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలు నిరుద్యోగ యువత నిర్వీర్యంగా మారారు.. ఈ తరుణంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా పదవీ భాధ్యతలు చేపట్టి టీసీఎస్, రిలయన్స్, గూగుల్, జిందాల్ వంటి మల్టీ నేషనల్ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి లక్షలాది ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకున్నారు. రాబోయే కాలంలో అమరావతి సర్వీస్ సెక్టార్ గా రూపాంతరం చెందబోతుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. వికసిత్ భారత్ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో భాగంగా శనివారం విజయవాడ పీబీ సిద్దార్థ పబ్లిక్ స్కూల్ నందు నిర్వహించిన మెగా జాబ్ మేళాను విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, శాసన సభ్యులు గద్దె రామ్మోహన్, బోండా ఉమా మహేశ్వరరావులు ప్రారంభించారు. ఈ సమావేశం ప్రారంభానికి ముందు మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. సభ అనంతరం ఎంపి కేశినేని శివనాథ్, కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఇంటర్వ్యూ జరిగే స్టాల్స్ ను సందర్శించారు. అభ్యర్ధులతో మాట్లాడి వారు ఇంటర్వ్యూలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రతి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించాలానే లక్ష్యంతో వికసిత్ భారత్ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతకు కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ఉద్యోగం పొందడంతో పాటు మరొకరికి ఉద్యోగ అవకాశం కల్పించే స్థాయికి యువత ఎదగాలని ఆకాంక్షించారు. ప్రముఖ కంపెనీల సహకారంతో జాబ్ మేళాను నిర్వహించి జిల్లాలో లక్ష మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నట్లు తెలిపారు. గతంలో విజన్ 2020 అంటే కొందరికి నమ్మకం కలగలేదని హైదరాబాద్ నగరాన్ని ఐటీ రంగం ద్వారా ఎంతో అభివృద్ధి చేసి లక్షాలాదిమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. విభజన అనంతరం ఏర్పడిన మన రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలు నిరుద్యోగ యువత నిర్వీర్యంగా మారారన్నారు. ఈ తరుణంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా రాష్ట్రాన్ని సమగ్రాభివృద్ధి చేసి ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.. జిల్లాలో ప్రతి నియోజకవర్గం కేంద్రంలో జాబ్ మేళాలు నిర్వహిస్తామని యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు జనవరి 5వ తేదిన ఎంఎస్ఎంఈ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ నిరుద్యోగ యువత వారికి ఎదురయ్యే ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకున్నప్పుడే జీవితంలో స్థిరపడగలుగుతారన్నారు. యువత తనున్నచోటే ఉద్యోగం పొందాలనే అపోహను విడనాడి అవకాశాలు ఉన్న చోటకే వెళ్ళి పని చేయగలనన్న మనో ధైర్యాన్ని పెంచుకోవాలన్నారు. జీవితంలో ఎదగాలంటే తాను ఎంచుకున్న కంఫర్ట్ జోన్ను విడనాడాల్సిన అవసరం ఉందన్నారు. యువత అభివృద్ధి చెందడం ద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూసే యువత వికసిత్ భారత్ మెగా జాబ్ మేళాను మంచి అవకాశంగా తీసుకోవాలన్నారు. మూడు వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని అనూహ్యంగా నిరుద్యోగ యువత జాబ్ మేళాకు తరలిరావడం జరిగిందన్నారు. విప్రో, టాటా, పెనాసోనిక్, టెక్ మహేంద్ర, ఫస్ట్ సోర్స్, ఇసుజు, స్మార్ట్ బ్రైన్స్, వరుణ్ మోటార్స్, ఐసిఐసిఐ, యాక్సిస్ బ్యాంకు వంటి అనేక కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముందుకురావడం అభినందనీయమన్నారు. త్వరలో జగ్గయ్యపేట, నందిగామ, మైలవరం, తిరువూరులలో మెగా జాబ్ మేళాను నిర్వహించడం ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.
విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్న ఐదు సంవత్సరాలలో 25 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించి పేదరికాన్ని నిర్మూలించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారన్నారు. పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ లు జిల్లాలో మెగా జాబ్ మేళాలను నిర్వహించి రాబోయే రోజులలో 20 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనే తీసుకున్న చొరవ అభినందనీయమన్నారు. పదవ తరగతి నుండి గ్రాడ్యుయేషన్ వరకు చదివిన ప్రతి ఒక్కరికి జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశం లభిస్తాయన్నారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని గద్దె రామ్మోహన్ తెలిపారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు బోండా ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ చిన్న చిన్న ఇబ్బందులను అధిగమించి పట్టుదలతో పనిచేస్తే ఉన్నత స్థాయికి ఎదగగలుగుతారన్నారు. జీవితంలో ఏదైనా సాధించాలనే లక్ష్యాన్ని పెట్టుకుని చిరుద్యోగిగా ప్రస్థానాన్ని మొదలు పెట్టి పారిశ్రామికవేత్తలుగా ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకుని ఆర్థికంగా స్థిరపడేందుకు యువత కృషి చేయాలన్నారు. ప్రముఖ కంపెనీలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఉద్యోగ అవకాశాలను కల్పించడం గొప్ప విషయమని యువతకు ఇదొక మంచి అవకాశమన్నారు. రానున్న రోజుల్లో అనేక మల్టీ నేషనల్ కంపెనీలు మన రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించనున్న తరుణంలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని బోండా ఉమా మహేశ్వరరావు తెలిపారు. వికసిత్ భారత్ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో ఆర్డీవో కావూరి చైతన్య, డీఆర్డీఏ పీడీ కె. శ్రీనివాసరావు, ఏపీ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వెంచరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, కార్పొరేటర్లు చెన్నుపాటి ఉషారాణి, పొట్లూరి సాయి బాబా, ముమ్మనేని ప్రసాద్, జాస్తి సాంబశివరావు, దేవినేని అపర్ణ, టెక్ మహేంద్ర ప్రతినిధి లింగరాజు, స్పాన్ స్పేస్ టెక్నాలజీ ప్రతినిధి లక్ష్మి వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో రైమ్స్ ఫెస్ట్




**పెద్దపల్లి :** పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో శనివారం రైమ్స్ ఫెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ప్రీ ప్రైమరీ విద్య అనేది అత్యంత కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నర్సరీ, ఎల్ కె జి, యుకెజి తరగతుల్లో టీచర్లు బోధించిన అంశాలు సరిగ్గా నేర్చుకుంటే వారు ముందు తరగతుల్లో ఇంకా బాగా రాణించే అవకాశం ఉందన్నారు. రోజూ పుస్తకాలతో కుస్తీ పట్టి, చదివి చదివి అలిసిపోయిన మన చిన్నారుల మానసిక ఆనందం కోసం రైమ్స్ ఫెస్ట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ స్థాయిలో రైమ్స్ నేర్పడం వల్ల పిల్లలలో జ్ఞాపక శక్తి, విషయ గ్రహణ శక్తి, హావభావాలు, వివిధ పదాలు, వాటిని పలికే విధానం, సభ్యత సంస్కారం, పెద్దలతో ప్రవర్తించే విధానం తదితర అంశాలు సులభంగా నేర్చుకునే అవకాశం ఉందని తెలిపారు. మనం రైమ్స్ ని నేర్పించడం ద్వారా పిల్లలకు సరదాతో పాటు వారికి తెలియకుండానే భాషాపరమైన అంశాల్లో పట్టు సాధించి, వారిలోని భయం తొలగి వారు తమ భవిష్యత్ లో మరింతగా రాణించే అవకాశం ఉంటుందన్నారు. రైమ్స్ ఫెస్ట్ ని విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన ప్రీ ప్రైమరీ టీచర్లను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో చిన్నారులు చిన్న చిన్న పదాలతో, ముద్దు ముద్దు మాటలతో చేసిన ఉపన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు పఠించిన భగవద్గీత శ్లోకాలు అందరినీ మంత్రముగ్దులను చేశాయి. రంగురంగుల వేషధారణలో వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు తమ బుడి బుడి అడుగులతో ఇంగ్లీష్ , హిందీ మరియు తెలుగు రైమ్స్ కి అనుగుణంగా చక్కని హావభావాలతో నృత్యం చేయడం చూసి ఆహుతులు సంభ్రమాశ్చర్యాలకు లోన య్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, పోషకులు పాల్గొన్నారు.

# ప్రతిమ హాస్పిటల్ సేవలను వినియోగించుకోండి

**ఆసుపత్రి ఉచిత బస్సు పునరుద్ధరణ**

**కమాన్ పూర్ :** కరీంనగర్ ప్రతిమ ఆసుపత్రి సేవలు వినియోగించుకోవాలని ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజర్ కే. కౌశిక్, అసిస్టెంట్ మేనేజర్ రాజేందర్ లు కోరారు. శనివారం రామగిరి మండలంలో పలు గ్రామాలలో మార్కెటింగ్ టీం పర్యటించి ఆసుపత్రి సేవల గురించి తెలియజేశారు.మంథని పరిసర ప్రాంత ప్రజలకు గత కొద్ది రోజులుగా ప్రతిమ ఆసుపత్రి ఉచిత బస్సు నిలిపివేయడం జరిగింది. తిరిగి ఈ నెల 26 వ తేదీ నుండి పునరుద్ధరించబడిందని తెలిపారు.. కావున ప్రతిమ ఆస్పత్రి ఉచిత బస్సులో వచ్చే పేషెంట్లు ప్రతిరోజు ఉదయం 8 గంటలకు మంథని ఫైర్ స్టేషన్ వద్దకు రాగలరు. తమ వెంట రేషన్ కార్డు తెలుపు కార్డు తీసుకొనిరాగలరు. మరిన్ని వివరాలకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సదానందం 9705309496, ఫౌండేషన్ రాజు కుమార్ 6281840860 నంబర్లను సంప్రదించగలరని తెలిపారు. ప్రతిమ హెల్త్ ప్యాకేజీల కింద తల్లి బిడ్డ సంరక్షణ పథకం, గ్యాస్ట్రోఎంటరాలజీ హెల్త్ ప్యాకేజ్, హార్ట్ హెల్త్ ప్యాకేజ్, డయాబెటిక్ హెల్త్ ప్యాకేజ్, యూరాలజీ హెల్త్ ప్యాకేజీలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షనర్లకు మెడికల్ సౌకర్యం కలదని తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రెస్ క్లబ్ నాయకులు పీవీరావు, కొండ్ర సుకుమార్, కాపర్తి అభిలాష్, స్థానిక నాయకులు బుడిగే క్రాంతి,ఒర్రె సురేష్, చిలువేరివెంకటేష్,ప్రతిమ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ జనగామ. సదానందం,నాగరాజు, రాజకుమార్,సైయ్యదు హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.



## మరణించిన జనసేన కార్యకర్తలకు చెక్కుల పంపిణీ



**ప్రత్తిపాడు ప్రజాజ్యోతి రిపోర్టర్ శ్రీను** ప్రమాదవశాత్తు మరణించిన జనసేన క్రియాశీల కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడానికి పార్టీ నిర్ణయించిన ఇన్సూరెన్స్ చెక్ లను అందించడానికి తూర్పుగోదావరి జిల్లా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ కి స్వాగతం పలుకుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ తూర్పుగోదావరి జిల్లా కార్య నిర్వహణ కమిటీ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం శంఖవరం మండల అధ్యక్షులు గాబు సుభాష్

## రోడ్డు మీదకు వస్తే హెల్మెట్ తప్పనిసరి ఎస్సై లక్ష్మికాంతం





**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ శ్రీను** వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని ప్రత్తిపాడు ఎస్సై ఎస్.లక్ష్మికాంతం అన్నారు కాకినాడ జిల్లా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ప్రత్తిపాడు అంబేద్కర్ సెంటర్ వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహించారు.అనంతరం డ్రైవింగ్ చేసేవారికి అవగాహన కల్పించారు అదేవిధంగా ప్రతి ఒక్కరూ రోడ్డు మీదకు వచ్చేటప్పుడు డ్రైవింగ్ చేసేటప్పుడు రోడ్డు నిబంధనల ప్రకారం ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలన్నారు ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు మద్యం తాగి నడపరాదని తెలియజేశారు అదేవిధంగా వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలని లేకుండా వాహనాన్ని నడిపితే సీజ్ చేయడం జరుగుతుందని ఎస్సై లక్ష్మికాంతం తెలిపారు ఆయన వెంట కానిస్టేబుల్స్ గోవింద్ శివ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబుకు సత్కారం



**గండేపల్లి ప్రజా జ్యోతి రిపోర్టర్ అరుణ** కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 28: రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన కొత్త కొండబాబుకు శుభాకాంక్షలు వెల్లువ కొనసాగుతూనే ఉంది శనివారం స్థానిక మెయిన్ రోడ్ లోగల న్యూ బాలాజీ జ్యువెలర్స్ షాపు వద్ద రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండ బాబు) ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సోషల్ మీడియా చైర్మెన్, ర్యాలీ ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు మానేపల్లి శ్రీనివాసరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త కొండబాబు ను ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్యులకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ పదవి ఇస్తే ఆ పదవికి వన్నెతెచ్చే నాయకుడు కొండబాబు అని ఆయన పలు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేస్తూ ఉంటారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం జాయింట్ సెక్రెటరీ మానేపల్లి వీర్రాజు గుప్తా, మానేపల్లి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడిగా తోరాటి వెంకన్న



**గండేపల్లి ప్రజాజ్యోతి రిపోర్టర్ అరుణ** భారతీయ జనతా పార్టీ గండేపల్లి మండల పార్టీ అధ్యక్షుడి గా ఉప్పలపాడు గ్రామానికి చెందిన తోరాటి వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకుడు పైడా భవానీ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా మంగరాజు జగ్గంపేట అసెంబ్లీ కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ ఏఆర్వో కామినేని జయశ్రీ ఆర్ ఓ బి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించినట్లు తెలిపారు.బీజేపీ సంస్థ గత ఎన్నికల లో తోరాటి వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు గండేపల్లి మండల కూటమి నాయకులు ఏకగ్రీవంగా ఎన్నికైన వెంకన్నకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ కోన సురేష్,బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు




# పారాసిటమాల్ ట్యాబ్లెట్స్ ఈ వయసు వారికి డేంజర్..

ప్రతి ఇంట్లో పారాసిటమాల్ ట్యాబ్లెట్స్ తప్పనిసరిగా ఉంటాయి. జలుబు, దగ్గు, తలనొప్పి, జ్వరం.. ఇలా సర్వరోగ నివారిణిగా వీటిని ఎడాపెడా వాడేస్తుంటాం. ఇలా డాక్టర్ల సలహా తీసుకోకుండా పారాసిటమాల్ ట్యాబ్లెట్స్ తీసుకోవడం ప్రాణాలకు ముప్పు తలపెడుతుందని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. తలనొప్పి వచ్చినా, జ్వరం వచ్చినా, ఒంట్లో కాస్త నలతగా ఉన్ని పారాసిటమాల్ మాత్ర వేసుకోవడం చాలా మందికి అలవాటు. అయితే ఈ పిల్ అన్ని వయసుల వారికి మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పారాసెటమాల్ మాత్రలు సాధారణంగా జ్వరం, తలనొప్పి నుండి ఉపశమనం పొందేందుకు ఉపయోగిస్తారు. దీంతో వెంటనే సమస్య నుంచి విముక్తి లభిస్తుంది. అందుకే జ్వరం వచ్చినా మనలో చాలా మంది వైద్యులను సంప్రదించకుండానే పారాసిటమాల్ తీసుకుంటుంటూ ఉంటారు. శరీర నొప్పులు, జ్వరం కోసం పారాసెటమాల్ వాడొచ్చని అందరూ అనుకుంటారు. పారాసెటమాల్ మెదడులో నొప్పి, జ్వరం కలిగించే రసాయనాల ప్రభావాన్ని తగ్గిస్తుంది. తేలికపాటి నుండి మితమైన నొప్పి, జ్వరం, మైగ్రేన్, ఆర్థరైటిస్ మొదలైన వాటితో బాధపడేవారికి తక్కువ మోతాదులో తీసుకోవాలని వైద్యులు సాధారణంగా సిఫార్సు చేస్తుంటారు. ఈ మందు ఎక్కువ మోతాదులో లేదా ఎక్కువ కాలంపాటు తీసుకుంటే శరీరంలోని అనేక ముఖ్యమైన అవయవాలను దెబ్బతీస్తుంది. సాధారణంగా పిల్లలు, పెద్దలు, 65 ఏళ్లు పైబడిన వారికి పారాసెటమాల్ ట్యాబ్లెట్స్ ఇవ్వకూడదు. ఇంగ్లండ్‌లోని నాటింగ్‌హామ్ యూనివర్శిటీ పరిశోధకులు నిర్వహించిన అధ్యయనం ప్రకారం 65 ఏళ్లు పైబడిన వారు అధిక మోతాదులో పారాసిటమాల్ వాడితే తీవ్రమైన గుండె, కడుపు, మోకాళ్ల వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని పరిశోధకులు చెబుతున్నారు. 65 ఏళ్లు పైబడిన వారిపై ఈ అధ్యయనం చేశారు. 65 ఏళ్లు పైబడిన వారు దీర్ఘకాలం పారాసెటమాల్ ట్యాబ్లెట్స్ ఉపయోగించడం వల్ల జీర్ణకోశ, గుండె, మూత్రపిండాల సమస్యల ప్రమాదాన్ని పెంచుతుందని ఆ అధ్యయనం కనుగొంది. అలాగే స్ట్రోక్‌తో బాధపడుతున్న రోగులు కూడా నొప్పిని తగ్గించడానికి పారాసెటమాల్ మాత్రలు ఉపయోగిస్తుంటారు. కానీ ఇలా చేయడం వల్ల వారి గుండె, కిడ్నీలపై ప్రతికూల ప్రభావం పడుతుందని అంటున్నారు.

## వాతావరణం చల్లగా ఉందని వేడి వేడిగా తింటున్నారా?



కాస్త వర్షం కురిసినా, వాతావరణం చల్లగా ఉన్నా శరీరం వెచ్చదనాన్ని కోరుకుంటుంది. అంతే స్నానం మొదలు ఆహారం వరకు అన్నీ వేడి పదార్థాలతోనే స్నేహం చేస్తాం. ఇది అంత మంది అలవాటు కాదంటున్నారు ఆరోగ్య నిపుణులు. గోరువెచ్చని వరకు పర్లేదు.. మరింత వేడిగా అంటే లేనిపోని ఆహార సమస్యలకు ఆహ్వాని పలికినట్లే అవుతుందట. చలికాలంలో శరీరం, మనసు వెచ్చగా ఉండేందుకు ఇష్టపడుతుంది. దీంతో వేడి ఆహారాన్ని తినాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. చల్లటి వాతావరణం వల్ల శరీరం వెచ్చగా ఉండాలంటే వేడి వేడి ఆహారాన్ని తినాలను కోవడం సహజం. మీకు కూడా ఈ అలవాటు ఉంటే ఈరోజే వదిలేయడం మంచిదని అంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవును.. వేడిగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తింటే శరీరంలోని అనేక భాగాలను దెబ్బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. అతిగా వేడిచేసిన ఆహారం ఆరోగ్యానికి మాత్రమే కాకుండా నాలుకకు కూడా హానికరం. వేడిగా ఉండే ఆహారం తింటే నాలుక కూడా మండుతుంది. నాలుక చాలా సున్నితంగా ఉంటుంది. వేడి ఆహారాన్ని తినడం వల్ల కొన్ని రోజుల వరకు ఆహారాన్ని రుచి చూడలేరు. అంతేకాకుండా, చాలా వేడి ఆహారాన్ని తీసుకోవడం వల్ల గొంతులో వాపు సంభవిస్తుంది. కడుపు లోపల చర్మం సున్నితంగా ఉంటుంది. వెచ్చని ఆహారాన్ని శరీరం త్వరగా అంగీకరించదు. దీన్ని తీసుకోవడం వల్ల కడుపునొప్పి, ఒళ్లు నొప్పులు తదితర సమస్యలు వస్తాయి. గ్యాస్ సమస్యతో పాటు పేగులు దెబ్బతింటాయి. కాబట్టి వీలైనంత తక్కువ వేడి ఉన్న ఆహార పదార్థాలను తినడం ఆరోగ్యానికి మంచిది. వేడి ఆహారం తినడం, వేడి సూప్ తాగడం వల్ల దంతాలు దెబ్బతింటాయి. ఆహారం వేడిగా ఉన్నందున, ఎనామెల్‌పై పగుళ్లు ఏర్పడుతుంది. ఇది శాశ్వత నష్టాన్ని కలిగిస్తుంది.

## ఫ్రీగా వస్తున్నా.. 90 శాతం మందిలో ఈ విటమిన్ లోపం..




తిన్న తర్వాతా నీరసంగా అనిపిస్తోందా.. సరిగా నిద్ర పట్టటం లేదా.. ఎక్కువగా జుట్టు ఊడటం.. తరచూ మూడ్ మారిపోవటం, రోగాల బారిన పడటం ఎముకల బలహీనత, నిస్సత్తువ మిమ్మల్ని వేధిస్తోందా.. ఎంత పర్‌ఫెక్ట్ డైట్ మెయింటెయిన్ చేసినా అలసటగా అనిపిస్తోందా. అయితే, అందుకు ఇదే కారణం కావచ్చు.. తిన్న తర్వాతా నీరసంగా అనిపిస్తోందా.. సరిగా నిద్ర పట్టటం లేదా.. ఎక్కువగా జుట్టు ఊడటం.. తరచూ మూడ్ మారిపోవటం, రోగాల బారిన పడటం ఎముకల బలహీనత, నిస్సత్తువ మిమ్మల్ని వేధిస్తోందా.. ఎంత పర్‌ఫెక్ట్ డైట్ మెయింటెయిన్ చేసినా అలసటగా అనిపిస్తోందా. బహుశా, అది డి-విటమిన్ లోపం వల్లే కావచ్చు. ఎందుకంటే, ఇంటాబయటా ఎక్కడున్నా ఎండ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవడం అందరికీ బాగా అలవాటైపోయింది. దానికి తోడు చర్మసంరక్షణ కోసం రాసుకునే సన్‌స్క్రీన్ లోషన్లు విటమిన్ డి అందకుండా అడ్డుకుంటాయి. దీంతో ఏడాది పొడుగునా ఎండ కాస్తున్నా భారతీయుల్లో 90 శాతం మంది విటమిన్ డి లోపం సమస్య ఎదుర్కొంటున్నారు. రోగనిరోధకశక్తి తక్కువై నిత్యం అనారోగ్యం పాలవుతున్నారు. తీవ్ర మానసిక, శారీరక మానసిక ఒత్తిడికి లోనవుతూ మనశ్శాంతికి దూరమవుతున్నారు. ఇది ఎముకలు, కండరాల బలహీనత, గుండెజబ్బులు, మధుమేహం, క్యాన్సర్ వంటి తీవ్ర సమస్యలకు దారి తీస్తుంది. కాబట్టి, ఇన్ని జాగ్రత్తలు పాటిస్తున్నా ఎందుకిలా అవుతోందనే ఆందోళనతో ఆస్పత్రులకు పరుగెట్టకుండా.. అందుకు రోజూ ఎండలో ఎక్కువగా గడపకపోవడమే కారణమేమో ఓసారి ఆలోచించుకోండి.. పైకి వేరే జబ్బుల లక్షణాల్లా కనిపిస్తున్నా విటమిన్ డి లోపం చాపకింద నీరులా మీ శరీరాన్ని గుల్ల చేస్తుంది. అందుకే ప్రతిరోజూ కనీసం గంటసేపైనా శరీరానికి ఎండ తగిలేలా చూసుకోండి. ఎందుకంటే, సూర్యరశ్మి ద్వారా మన శరీరంలో తయారయ్యే ఏకైక విటమిన్ ఇదే. శరీరంలోని కొలెస్ట్రాల్ సూర్యకాంతిలో సమక్షంలో తయారవుతుంది కాబట్టే, దీనికి ఫ్రీ విటమిన్ అనే ముద్దు పేరూ ఉంది. రోగనిరోధకశక్తి పెంచి అనారోగ్యాలు దరిచేరకుండా చేయటం, నిత్యం ఉత్సాహంగా ఉండేలా చూడటంలో విటమిన్ డి పాత్ర కీలకం. ఇది గనక లోపిస్తే మీరు ఎంత కచ్చితమైన డైట్ పాటించినా నీరసం, నిస్సత్తువ ఆవహిస్తాయి. మానసిక ఆందోళనలు, అనారోగ్య సమస్యలకు మిమ్మల్ని కుంగదీస్తాయి. బిజీలైఫ్, కాలుష్యానికి భయపడి ఎండలోకి రాకుండా ఉండిపోయేవారూ ఎక్కువే. అయితే, అలాంటి వారు విటమిన్ డి సమస్య నుంచి తప్పించుకోవడమెలా అని చింతించాల్సిన పనిలేదు. ఈ కింది జాగ్రత్తలు పాటించి విటమిన్ డి లోపాన్ని దూరం చేసుకోవచ్చు.

## బాదం నూనెను సరిగ్గా ఇలా వాడితే.. చెప్పలేనన్ని ఉపయోగాలు..



బాదం నూనె వాడకం కొన్నేళ్ల నుంచి ఉంది. ఆయుర్వేదంలో కూడా బాదం నూనెను ఉపయోగిస్తూ ఉంటారు. ఈ నూనెతో కేవలం చర్మ అందమే కాకుండా ఆరోగ్యాన్ని కూడా పెంచుకోవచ్చు. బాదం నూనెతో చెప్పలేనన్ని ఆరోగ్య లాభాలు ఉన్నాయి. మరి అవేంటో ఇప్పుడు తెలుసుకోండి. బాదం నూనె వాడకం ఎప్పటి నుంచో ఉంది. కొన్నేళ్లుగా బాదం నూనెను స్కిన్, హెయిర్ కేర్‌కి ఉపయోగిస్తూ ఉంటున్నారు. బాదం నూనెతో ఎన్నో సమస్యలను దూరం చేసుకోవచ్చు. అనేక చర్మ సౌందర్య ఉత్పత్తుల్లో కూడా బాదం నూనెను ఉపయోగిస్తున్నారు. బాదం నూనెతో కేవలం అందమే కాకుండా ఆరోగ్యాన్ని కూడా పెంచుకోవచ్చు. బాదం పప్పుతో ఎలాంటి ఉపయోగాలు ఉంటాయో.. వీటి నుంచి తీసే నూనెతో కూడా అన్నే ఉపయోగాలు ఉన్నాయి. ఈ ఆయిల్‌లో ఉండే పోషకాలు అన్నీ ఇన్నీ కావు. అనేక ఆరోగ్య సమస్యల నుండి రిలీఫ్‌ని ఇష్తుంది. అయితే ఈ ఆయిల్‌ని ఎలా ఉపయోగించుకోవాలి అన్నది మాత్రం తెలుసుకోవాలి. మరి బాదం నూనెతో ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయి? ఎలాంటి సమస్యలను కంట్రోల్ చేసుకోవచ్చో ఇప్పుడు చూద్దాం. మలబద్ధకం పరార్: అనేక మంది మలబద్ధకం సమస్యతో బాధ పడుతూ ఉంటారు. ముఖ్యంగా చాలా మంది చిన్న పిల్లల్లో ఈ సమస్యను చూస్తూ ఉంటారు. మల బద్ధకం సమస్య ఉంటే పొట్ట అంతా ఉబ్బరంగా మారి చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఈ ప్రాబ్లమ్ నుంచి బయట పడాలంటే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీళ్లు లేదా పాలలో ఒక స్పూన్ బాదం ఆయిల్ కలిపి ఉదయాన్నే తాగాలి. ఇలా కొన్ని రోజులు చేస్తే ఈ సమస్య నుంచి బయట పడొచ్చు. ఎముకలు బలం: బాదం నూనెతో ఎముకలను కూడా బలంగా, దృఢంగా తయారు చేసుకోవచ్చు. పెద్దలు, పిల్లలు కూడా ఈ ఆయిల్‌ని తాగవచ్చు. పిల్లల కండరాలు, ఎముకలు బలపడతాయి. జుట్టు, చర్మ సమస్యలు కూడా కంట్రోల్ అవుతాయి. పాలలో లేదా నీళ్లలో కలిపి తాగితే బెస్ట్ రిజల్ట్ ఉంటుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది: బాదం నూనె తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి కూడా మెరుగు పడుతుంది. ఇందులో ఉండే పోషకాలు.. రోగాలు, వ్యాధుల బారిన పడకుండా కాపాడతాయి. మెదడుని కూడా యాక్టీవ్ చేస్తాయి. సలాడ్స్ వంటి వాటిపై ఆయిల్ వేసి తినవచ్చు. నిద్ర లేమి సమస్య దూరం: నిద్రలేమి సమస్యతో బాద పడేవారు కూడా బాదం ఆయిల్ తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. గోరు వెచ్చని పాలు లేదా నీళ్లలో కలిపి తీసుకుంటే ఈ సమస్య కంట్రోల్ అవుతుంది.

బిజినెస్

## ఆహారేతర ఖర్చులే అధికం



దేశీయంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వినియోగ ఖర్చుల వ్యత్యాసం రోజురోజుకు తగ్గుతోంది. శుక్రవారం కేంద్ర గణాంకాలు, పథకాల అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన 'గృహ వినియోగ ఖర్చుల సర్వే' ఈ విషయం తెలిపింది. 2022 ఆగస్టు–2023 జూలై కాలంతో పోల్చితే 2023 ఆగస్టు–2024 జూలై మధ్య కాలంలో ఈ వ్యత్యాసం మరింత తగ్గినట్లు వెల్లడించింది. సమాజంలో సంపద పంపిణీ, వినియోగ ఖర్చుల అసమానతలను తెలిపే జినీ కోఎఫీషియెంట్ నమూనా కూడా ఈ విషయాన్ని బలపరుస్తోంది. దీని ప్రకారం 2023 ఆగస్టు– 2024 జూలై మధ్య కాలంలో వినియోగ ఖర్చుల అసమానత గ్రామీణ ప్రాంతాల్లో 0.266 నుంచి 0.237కు, పట్టణ ప్రాంతాల్లో 0.314 నుంచి 0.284కు తగ్గిందని సర్వే పేర్కొంది. ఇదీ ప్రస్తుత పరిస్థితి: ప్రస్తుత ధరల ప్రకారం 2022–23 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కో ఇంటి నెలవారీ సగటు ఖర్చు (ఎంపీసీఈ)లు రూ. 3,773, పట్టణ ప్రాంతాల్లో రూ. 6,459గా నమోదయ్యాయి. అదే 2023–24 కాలానికి వచ్చేసరికి గ్రామాల్లో రూ. 4,122కు, పట్టణ ప్రాంతాల్లో రూ. 6,996కు పెరిగినట్టు సర్వే తెలిపింది. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను మినహాయించినా, ప్రస్తుత ధరల ప్రకారం ఈ కాలంలో నెలవారీ గృహ వినియోగ ఖర్చులు గ్రామీణ ప్రాంతాల్లో రూ. 4,247గా, పట్టణ ప్రాంతాల్లో రూ. 7,078గా నమోదయ్యాయి. గత ఏడాది ఆగస్టు నుంచి ఈ ఏడాది జూలై మధ్య కాలంలో దేశవ్యాప్తంగా 2,61,953 కుటుంబాల నెలవారీ వినియోగ ఖర్చుల ఆధారంగా ప్రభుత్వం ఈ సర్వే రూపొందించింది. దీని ప్రకారం చూసినా పట్టణ–గ్రామీణ ప్రాంతాల నెలవారీ వినియోగ ఖర్చుల వ్యత్యాసం 2022–23లో 84 శాతం నుంచి 71 శాతానికి, 2023–24లో 70 శాతానికి తగ్గింది.

## అదిరిపోయిన సోలార్ కార్..

### 50 పైసల ఖర్చుతో కిలోమీటర్ ప్రయాణం

సాధారణంగా పెట్రోలు, డీజిల్ తో నడిచే కార్ల గురించి అందరికీ తెలుసు. పూర్వ కాలం నుంచి ఇవి వినియోగంలో ఉన్నాయి. ఆ తర్వాత సీఎన్‌జీతో నడిచే కార్లు మార్కెట్‌లోకి వచ్చాయి. ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం బాగా పెరిగింది. ఈ విభాగంలో కార్లు, స్కూటర్లు, బైక్, బస్సులు కూడా విడుదలవుతున్నాయి. కాలుష్యాన్ని తగ్గించడం, పర్యావరణ పరిరక్షణకు ఇవి దోహద పడతాయి. ఎలక్ట్రిక్ కార్లు నడవాలంటే విద్యుత్ ను ఉపయోగించి వాటి బ్యాటరీలను చార్జింగ్ చేసుకోవాలి. అయితే ఇప్పుడు మరో కొత్త టెక్నాలజీ కారు అందుబాటులోకి రానుంది. సోలార్ తో నడిచే ఈ ఎలక్ట్రిక్ కారు పేరు ఈవా. దీన్ని వాయ్‌వే అనే కంపెనీ తయారు చేసింది. వచ్చే ఏడాది నుంచి అందుబాటులోకి రానుంది ఈ కారు ప్రత్యేకతలను తెలుసుకుందాం. మన దేశంలో సోలార్ తో నడిచే మొట్టమొదటి ఎలక్ట్రిక్ కారుగా ఈవా రికార్డు నెలకొల్పనుంది. వచ్చే ఏడాది జనవరిలో జరిగే భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్ పో లో దీన్ని ప్రదర్శించనున్నారు. ఈ కారులో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. మహీంద్రా ఈ20, రెవా తదితర చిన్న ఎలక్ట్రిక్ వెహికల్స్ మాదిరిగా కనిపిస్తుంది. కేవలం 50 పైసల ఖర్చుతో కిలోమీటరు ప్రయాణం చేయవచ్చు. డ్యూయర్ డిజిటల్ స్క్రీన్లు, డ్రైవర్ ఎయిర్ బ్యాగు, ఫిక్స్‌డ్ గ్లాస్ రూఫ్ తదితర ప్రత్యేకతలున్నాయి. ఈ కారు ప్రీ లాంచ్ బుక్కింగ్ లు వచ్చే ఏడాది జనవరిలో మొదలవుతాయి. నగర పరిధిలో ప్రయాణానికి అనుకూలంగా ఉండేలా ఈవా కారును తీర్చిదిద్దారు. దీనిలో రెండు డోర్లు, రెండు సీట్లు మాత్రమే ఉంటాయి. 3060 మి.మీ పొడవు, 1150 మిమీ వెడల్పు, 1590 మిమీ ఎత్తుతో 2200 మిమీ వీల్ బేస్‌తో రూపొందించారు. దీన్ని నడపడం చాలా సులభం. వాయ్‌వే కంపెనీ రూపొందించిన ఈవా సోలార్ కారు సుమారు 250 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. గంటకు 70 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు.

# ఎలక్ట్రిక్ వాహనాలకు యమ గిరాకీ



రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు రోజురోజుకూ డిమాండ్ పెరుగుతోంది. తెలంగాణలో విద్యుత్ వాహనాల కొనుగోళ్లు, రిజిస్ట్రేషన్లు పెరుగుతున్నాయి. గత నెలలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఈవీ పాలసీ వాహనదారులను ఆకర్షిస్తుండడంతో కార్లు, ఆటోలు, మోటార్ సైకిళ్ల కొనుగోలు క్రమక్రమంగా పెరుగుతోంది. పెట్రోల్, డీజిల్ తో నడిచే వాహనాల వల్ల కాలుష్యం పెరుగుతోందంటూ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 18న ఈవీ కొత్త పాలసీ విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ఈ మేరకు ఈవీ వాహనాలకు రోడ్డు ట్యాక్స్‌తో పాటు రిజిస్ట్రేషన్ ఫీజును రవాణా శాఖ పూర్తిగా మినహాయించింది. దీంతో సుమారు 16 రోజుల్లోనే 3,372 ఎలక్ట్రిక్ వాహనాలు రవాణాశాఖ కార్యాలయాల్లో రిజిస్టర్ అయ్యాయి. గత సంవత్సరం ఇదే కాలానికి ఆ సంఖ్య 2,708 ఉండగా కొత్త పాలసీతో 24.52 శాతం వృద్ధి నమోదైంది. ఈవీ వాహనాలు కొనుగోలు చేసేవారికి రోడ్ ట్యాక్స్‌తో పాటు రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపు ఉంటుందని, వాహనాల సంఖ్యతో నిమిత్తం లేకుండా ఈ విధానం 2026 డిసెంబరు 31 వరకు అమల్లో ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ ఇంధనాలతో నడిచే వాహనాల కొనుగోళ్లు, రిజిస్ట్రేషన్ల సంఖ్యతో పోలిస్తే వీటి సంఖ్య చాలా తక్కువే. అయితే ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈవీ వాహనాలపై ప్రకటించిన రాయితీల ద్వారా వీటి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా రవాణాశాఖ విజయాల్లో భాగంగా ఈవీ రిజిస్ట్రేషన్ల వివరాల్ని రాష్ట్ర సర్కార్ వెల్లడించింది. డిసెంబర్ 9 నుంచి ఇప్పటివరకు 78 వేల 262 కొత్త ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు, రిజిస్ట్రేషన్లు జరిగాయని రవాణాశాఖ తెలిపింది. అంతకముందు ఏడాదిలో 51,934 ఈవీల రిజిస్ట్రేషన్ జరిగిందని పేర్కొంది. గత ప్రభుత్వ హయాంతో పోలిస్తే తమ ఏడాది పాలనలో ఈవీల రిజిస్ట్రేషన్లు 52.28 శాతం పెరిగాయని తెలిపింది. మోటార్‌సైకిళ్లు మొదలు ఆటోల వరకు అన్ని రకాల ఈవీ వాహనాల రిజిస్ట్రేషన్‌లో భారీగా వృద్ధి నమోదైంది. కాగా ఒక్క ఈవీ కార్ల సంఖ్యలో మాత్రమే తగ్గుదల ఉంది. పాత విధానంలోని ఫీజుల మినహాయింపు, రాయితీల విషయంలో కార్ల సంఖ్యపై పరిమితి ఉందని, ఆ కోటా దాటడంతో 2022– 23తో పోలిస్తే 2023 –24లో విద్యుత్ కార్ల రిజిస్ట్రేషన్లు తగ్గాయని రవాణాశాఖ అధికారులు చెబుతున్నారు.

# చితికిపోతున్న సంఘటిత రంగం



నరేంద్ర మోడీ పాలనలో సంఘటిత రంగంలో కూడా పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. 2014–2024 మధ్యకాలంలో అంటే తొలి పది సంవత్సరాల మోడీ హయాంలో సంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులవి కాంట్రాక్ట్ బతుకులయ్యాయి. ప్రయివేటీకరణ ప్రక్రియ వేగం పుంజుకుంది. వేతనాలు పెరగడం మాట అటుంచి తగ్గిపోయాయి. యుపిఎ ప్రభుత్వ చివరి సంవత్సరం (2014)లో భారతీయుల్లో అత్యంత సంపన్నులైన ఒక శాతం మంది చేతిలో 21.4 ఆదాయం ఉంటే 2022లో అది 22.6 శాతానికి పెరిగింది. నరేంద్ర మోడీ నేతృత్వంలోని పది సంవత్సరాల ఎన్డీఏ పాలనలో వారి సంపద వాటా 30.4 శాతం నుంచి 40.1 శాతానికి పెరిగింది. 2014లో దేశ జనాభాలో అత్యంత సంపన్నులైన పది శాతం మంది చేతిలో 56.1 శాతం సంపద ఉంటే 2022లో అది 57.7 శాతానికి పెరిగింది. అదే కాలంలో వారి సంపద వాటా 62.6 శాతం నుంచి 65 శాతానికి పెరిగింది. మోడీ హయాంలో మిగిలిన జనాభాలో ఆదాయం, సంపద ఈ రెండింటి వాటా పడిపోయింది. ఒక్క మాటలో చెప్పాలంటే దేశంలోని బిలియనీర్లు, మల్టీ బిలియనీర్ల చేతిలోనే దేశ సంపద, ఆదాయం పోగుపడింది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు సంబంధించిన ఒప్పందాలపై భారత ప్రభుత్వం 2015 నుండీ సంతకాలు చేస్తూనే ఉంది. దేశంలోనూ, ఇతర దేశాల మధ్య ఆదాయ–సంపద అసమానతలను తగ్గించడం, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఈ ఒప్పందాలను ఉద్దేశించారు. 2030 నాటికి పేదరికాన్ని తగ్గించడం, ఆకలిని పారద్రోలడం తాజా ఒప్పందాల లక్ష్యం. అయితే వీటిని సాధించాలంటే వేతనాలు, పని పరిస్థితులు, సామాజిక భద్రతకు సంబంధించి కార్మికుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, ప్రతి బ్యాంక్ ఖాతాకు రూ. 15 లక్షలు బదిలీ చేస్తామని 2014 ఎన్నికలకు ముందు బిజెపి హామీ ఇచ్చింది. మోడీ పాలనలో తొలి పది సంవత్సరాల కాలంలో ప్రజల ఆదాయాలు చాలా వరకూ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే విధంగా స్థిరంగా ఉన్నాయి.

స్పోర్ట్స్

# గండం గట్టెక్కింది

## ముగిసిన మూడోరోజు ఆట..

## టీమ్ఇండియా 358/9




**మెల్‌బోర్న్:** బాక్సింగ్ డే టెస్టులో భారత (%×చీణ జం~ాఖూ%) బ్యాట్స్‌మెన్ అద్భుత పోరాటపటిమ కనబర్చారు. 221కే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో ఉన్న జట్టును ఆల్‌రౌండర్లు నితీశ్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ ఆదుకున్నారు. ఫాలోఆన్ గండాన్ని గట్టెక్కించిన ఈ బ్యాటింగ్ ద్వయం జట్టు స్కోరును 350 దాటించారు. ఈ క్రమంలో నితీశ్ కుమార్ టెస్టుల్లో తొలి సెంచరీ నమోదుచేయగా, సుందర్ నాలుగో హాఫ్ సెంచరీ చేశాడు. ఇద్దరూ కలిసి ఎనిమిదో వికెట్‌కు 127 పరుగుల భాగస్వామ్యాన్ని నిర్మించారు. అయితే సుందర్ 162 బాల్స్‌లో 50 రన్స్ చేసి నాథన్ బౌలింగ్‌లో క్యాచౌట్‌గా వెనుతిరగడంతో ఈ జోడీ జోరుకు బ్రేక్‌పడింది. అయితే ఆ తర్వాత వచ్చిన బుమ్రా కూడా వెంటనే వెనుతిరగడంతో నితీశ్‌కు సెంచరీ చేసే అవకాశం వస్తుందా అనే టెన్షన్ అందరిలో నిండిపోయింది. అప్పటికే 97 రన్స్ చేసిన నితీశ్.. రెండు పరుగులు చేసి 99కి చేరాడు. ఆ తర్వాత బోలాండ్ బౌలింగ్‌లో (ఇన్నింగ్స్ 114.3 ఓవర్) ఫోర్ కొట్టి టెస్టుల్లో తొలి సెంచరీ నమోదుచేశాడు. హాఫ్ సెంచరీ సమయంలో తగ్గేదే లే అన్నట్లు పుష్ప స్టయిల్‌లో సెలబ్రేట్ చేసుకున్న నితీశ్.. సెంచరీని బాహుబలి స్టైల్‌లో సెలబ్రేట్ చేసుకున్నాడు. గాల్లోకి పంచ్ విసుతూ.. మోకాలిపై కూర్చుని బ్యాట్ హ్యాండిల్‌కు హెల్మెట్ పెట్టి భగవంతునికి కృతజ్ఞత తెలిపాడు. ఈ సమయంలో ప్రేక్షకులతోకలిసి మ్యాచ్ చూస్తున్న నితీశ్ తండ్రి ఆనందం వ్యక్తం చేశాడు. కుమారుడి తొలి సెంచరీని చూసి భావోద్వేగానికి లోనయ్యారు. సంతోషంతో కన్నీరుపెట్టారు. ప్రస్తుతం ఆ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. కాగా, నితీశ్ తన తొలి సెంచరీ తర్వాత మరో రెండు పరుగులు జోడించిన తర్వాత.. బ్యాడ్ లైట్ కారణంగా అంపైర్లు మ్యాచ్ నిలిపివేశారు. దీంతో గ్రౌండ్ స్టాఫ్ పిచ్‌ను కవర్స్‌తో కప్పేయడంతో మూడో ఆట ముగిసింది. మూడో రోజు మూడు వికెట్లే కోల్పోయిన టీమ్ఇండియా 191 రన్స్ చేసింది. మొత్తంగా 9 వికెట్లు కోల్పోయి 355 రన్స్ చేసింది. ప్రస్తుతం నితీశ్ (104), సిరాజ్ (2) రన్స్‌తో నాటౌట్‌గా ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ మరో 116 రన్స్ వెనుకపడి ఉన్నది. పంత్ (28), జడేజా (17) రన్స్ చేశారు. టీమ్ఇండియా తరఫున నితీశ్ 104 రన్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలిచారు. ఆస్ట్రేలియా బౌలర్లలో కమిన్స్, బోలాండ్ 3 వికెట్ల చొప్పున తీయగా, నాథన్ 2 వికెట్లు పడగొట్టాడు.



## మెల్‌బోర్న్‌సెంచరీ వీరుడు నితీశ్‌రెడ్డికి ఏసీఏ భారీ నజరానా




**అమరావతి :** మెల్‌బోర్న్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న బాక్సింగ్ డే టెస్ట్ క్రికెట్ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్‌లో శనివారం మూడో రోజు సెంచరీ చేసిన విశాఖ కుర్రాడు నితీష్‌రెడ్డిని ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్(ఏసీఏ) అభినందిస్తూ నజరానా ప్రకటించింది. ఏసీఏ తరుపున రూ. 25 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని అందజేస్తామని ఏసీఏ అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ ప్రకటించారు. త్వరలోనే సీఎం చేతుల మీదుగా నగదు బహుమతిని అందిస్తామని వెల్లడించారు. దేశంలోనే అత్యాధునిక వసతులతో అమరావతిలో స్టేడియాన్ని నిర్మిస్తామని తెలిపారు. ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడేలా విశాఖ స్టేడియం సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు . ఏపీకి కూడా ఐపీఎల్ టీమ్ ఉండేలా ఏసీఏ ఆలోచన చేస్తోందని అన్నారు. ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి కష్టాల్లో ఉన్న జట్టును నితీష్‌రెడ్డిఆదుకున్నాడు. సీనియర్లంతా నిరాశపర్చినా ఆసీస్ బౌలర్లను ఆడుకున్నాడు. ఒక సిక్స్, 9 ఫోర్లతో సెంచరీతో కదం తొక్కాడు. ఆల్‌రౌండర్లు జడేజా, సుందర్ సహకారంతో జట్టు స్కోరును 350 దాటించాడు. 99 రన్స్ వద్ద ఫోర్ కొట్టి టెస్టుల్లో ఘనంగా తొలి సెంచరీ నమోదుచేశాడు. ఈ సందర్భంగా ప్రేక్షకుల్లో ఉన్న నితీశ్ తండ్రి భావోద్వేగానికి లోనయ్యారు. కుమారుడి శతకం చూసిన ఆనందంతో కన్నీరు పెట్టుకున్నారు. ఎనిమిదో స్థానంలో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి నితీష్‌రెడ్డి 104 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.



# బేబీ బంప్‌తో సమంత

టాలీవుడ్ స్టార్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, అభినయంతోపాటు నటనతో కోట్లాది మంది అభిమానుల్ని సొంతం చేసుకుంది. ఏమాయ చేశావే చిత్రంతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైన ఈ చెన్నై సుందరి.. అతి కొద్ది రోజుల్లోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. అనంతరం మంచి ఫామ్‌లో ఉండగానే టాలీవుడ్ నటుడు నాగచైతన్యను ప్రేమపెళ్లి చేసుకుంది. ప్రస్తుతం అతడితో విడాకులు తీసుకుని సింగిల్‌గా ఉంటోంది. ఈ క్రమంలో సమంతకు సంబంధించిన కొన్ని ఫొటోలు ప్రస్తుతం నెట్టింట షేక్ చేస్తున్నాయి. ఆ ఫొటోల్లో సామ్ బేబీ బంప్ తో కనిపించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. అయితే, అవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రూపొందించినవిగా తెలిసింది. ఏఐ సాయంతో సమంత బేబీ బంప్ ఫొటోలను క్రియేట్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఇవి కాస్తా వైరల్ కావడంతో నెటిజన్లు, అభిమానులు షాక్ అవుతున్నారు. నాగచైతన్యతో విడాకుల అనంతరం మాతృత్వాన్ని అనుభవించాలని ఉందంటూ సామ్ అప్పట్లో చెప్పుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు బేబీ బంప్ ఫొటోలు చూసిన వారంతా ఈ విషయాన్నే గుర్తు చేసుకుంటున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే.. గతేడాది శాకుంతలం, ఖుషి సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది సామ్. ఆ తర్వాత హిందీలో వరుణ్ ధవన్‌తో సిటడెల్ వెబ్‌సిరీస్‌లో నటించింది. ఈ ప్రాజెక్టు తర్వాత సామ్ నుంచి కొత్త సినిమా ప్రకటన రావాల్సి ఉంది.

# విజయ్ దేవరకొండతో మమితా బైజు



ప్రస్తుతం టాలీవుడ్ లో పదుల సంఖ్యలో కొత్త భామలు ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఒకటి రెండు సినిమాలతోనే క్రేజ్ తెచ్చుకుంటూ ఆఫర్స్ అందుకుంటున్నారు. అందం, అభినయంతో కుర్రకారు మనసులు దోచేస్తున్నారు. అలాగే పై ఫొటోలో ఉన్న బ్యూటీ కూడా.. ఈ ఫోటోలోని అమ్మడు ఎవరో గుర్తుపట్టారా.? నడుమందాలతో కుర్రాళ్లకు చెమటలు పట్టిస్తున్న ఈ బ్యూటీ చాలా మంది అభిమాన హీరోయిన్. ఒకే ఒక్క సినిమాతో కుర్రాళ్ళ గుండెల్లో స్థానం సంపాదించుకుంది. ఈ చిన్నది తెలుగులో ఒక్క సినిమాతోనే ఓవర్‌నైట్ స్టార్‌గా మారింది. చిన్న వయస్సులోనే నటిగా ఎంట్రీ ఇచ్చి అదరగొట్టింది. మన తెలుగు అమ్మాయి కాదు కానీ అచ్చం మన తెలుగమ్మాయిలానే ఫీల్ అవుతుంటారు. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? మలయాళ బ్యూటీ.. మాలీవుడ్‌లో పలు సినిమాల్లో నటించి.. తన నటనతో మెప్పించింది. ఇక ఈ మధ్య మలయాళంలో విడుదలైన 'ప్రేమలు' మూవీతో.. అటు మాలీవుడ్.. ఇటు టాలీవుడ్‌లో కుర్రాళ్లలో పిచ్చ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించింది. ఇంతకీ ఆమె ఎవరో మీకు గుర్తొచ్చి ఉండొచ్చు.! ఈ ముద్దుగుమ్మ ఎవరో కాదు మమితా బైజు. 'ప్రేమలు' మూవీలో రేణు రాయ్ అనే మెచ్యూర్డ్ విమెన్ పాత్రలో ఈ కేరళ కుట్టి తన నటనతో మెప్పించింది. ఎంతోమంది ప్రేక్షకులకు చేరువైంది ఈ బ్యూటీ. ఈ సినిమాలో ఆమె నటనకు కుర్రాళ్లు ఫిదా అయిపోయారు. ఈ క్రేజీ హీరోయిన్ కేరళలోని కొట్టాయంలో జన్మించింది. 2017లో 'సర్వోపరి పాలక్కరన్' అనే చిత్రంతో సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. 'హనీ బీ', 'డాకినీ', 'కృష్ణం', 'స్కూల్ డైరీ', 'ది ఇంటర్నేషనల్ లోక్ స్టోరీ', 'వికృతి', 'కిలోమీటర్స్ అండ్ కిలోమీటర్స్', 'ఆపరేషన్ జావా', 'సూపర్ శరణ్య' లాంటి చిత్రాలతో మెప్పించింది. 'ప్రేమలు' సినిమా ఆమె కెరీర్‌ను పూర్తిగా మార్చేసింది. కాగా, ప్రస్తుతం తెలుగులో ఈ బ్యూటీ విజయ్ దేవరకొండ సరసన ఓ చిత్రంలో నటించబోతున్నట్టు టాక్ వినిపిస్తోంది.




# మలయాళం బ్లాక్ బస్టర్ 'మార్కో' తెలుగు ట్రైలర్ రిలీజ్

'జనతా గ్యారేజ్', 'భాగమతి', 'ఖిలాడీ' 'యశోద', మాలికాపురం వంటి చిత్రాలతో తెలుగు ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు మలయాళీ నటుడు ఉన్ని ముకుందన్ ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం మార్కో మైఖేల్, ది గ్రేట్ ఫాదర్ సినిమాల ఫేమ్ హనీఫ్ అదేని ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. యాక్షన్ జానర్‌లో ఈ సినిమా వచ్చింది. డిసెంబర్ 20న మలయాళంలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకోవడమే కాకుండా.. 5 రోజుల్లో రూ.50 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఇదే సినిమాను తెలుగులో విడుదల చేయబోతున్నారు మేకర్స్. ఈ సినిమాను తెలుగులో జనవరి 01న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ సందర్భంగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం.



# మహేశ్ బాబు - రాజమౌళి సినిమాలో బాలీవుడ్ బ్యూటీ..!

టాలీవుడ్ దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో %యావీదీ% 29 మూవీ తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఈ మూవీకి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా సాగుతున్నాయి. ఇక షూటింగ్ ప్రారంభం కావడమే ఆలస్యం. మూవీ లవర్స్ కూడా ఈ సినిమా కోసం ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. హాలీవుడ్ సినిమాను తలపించేలా ఈ సినిమా ఉండబోతుందని రాజమౌళి ఇప్పటికే హింట్ ఇచ్చాడు. అయితే మహేశ్ బాబు సరసన బాలీవుడ్ బ్యూటీ ఛాన్స్ కొట్టేసినట్లు ఫిలిం ఇండస్ట్రీలో వినిపిస్తోంది. ప్రియాంక చోప్రా ఈ మూవీలో నటిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్ తర్వాత %యావీదీ% 29 మూవీ షూటింగ్ ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ కూడా పూర్తయినట్లు సమాచారం. హైదరాబాద్ రామోజీ ఫిల్మ్‌సిటీతోపాటు, నగర శివార్లలో కొన్ని భారీ సెట్లను కూడా రూపొందించారు. తొలి షెడ్యూల్ వాటిలోనే జరుగుతుందట. తర్వాతి షెడ్యూల్ విదేశాలలో ఉంటుందట. ఈ సినిమా అధికారిక ప్రకటనకు సంబంధించిన గ్లింప్స్ ఇప్పటికే సిద్ధమైందని, త్వరలో ఇతర నటీనటుల్ని కూడా పరిచయం చేసే అవకాశం ఉందని చిత్రబృందం చెబుతున్నది. అనవాయితీ ప్రకారం త్వరలోనే ఓ ప్రెస్‌మీట్‌ను కూడా రాజమౌళి పెట్టనున్నారట. వెయ్యికోట్ల బడ్జెట్‌తో రెండు భాగాలుగా ఈ సినిమాను నిర్మాత కె.ఎల్.నారాయణ నిర్మిస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com